జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 28 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 272 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారు

2

### '15 గ్యారంటీ'లతో ఆప్ మేనిఫెస్టో

- విద్యార్థులకు ఫ్రీ బస్
- సగం ధరకే మెట్రో టికెట్
- ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో మేనిఫెస్టో విడుదల చేసిన ఆప్

12




# ఆర్టీసీలో సమ్మె సైరన్

## ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన ఆర్టీసీ జేఏసీ

- బస్ భవన్‌లో అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘం నేతలు
- ప్రభుత్వం హామీలను అమలు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్
- ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీలు అమలు చేయాలనే అంశం వారి ప్రధాన డిమాండ్
- ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆరోపణలు

ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ జేఏసీ సహా పలు కార్మిక సంఘాలు రవాణా సంస్థ యాజమాన్యానికి సమ్మె నోటీసులను ఇచ్చాయి. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో అధికారులకు కార్మిక సంఘం నేతలు సమ్మె నోటీసులను అందించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నోటీసులో స్పష్టంగా పేర్కొన్నాయి. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల - మిగతా12లో

# ఇక నుంచి ప్రత్యేక పాలన

## మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ముగిసిన గడువు




- తెలంగాణలో 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ముగిసిన పదవీ కాలం
- ఈ రోజు నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలు
- ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు

ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణలో 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్ల పదవీ కాలం ఆదివారం ముగిసింది. దీంతో ఈ రోజు నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. రాష్ట్రంలో 2020 జనవరి 22న మున్సిపల్ ఎన్నికలు జరగగా, అదే నెల 27వ తేదీన పాలక మండళ్లు కొలువు తీరాయి. - మిగతా2లో



### బిల్డప్ ఇచ్చుడు కాదు..

# పథకాలు అమలు చేయాలి

- ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి.. మనకు అజీర్తి అయిందట
- నీవు పెట్టబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషపడుతాం
- రూ. లక్షా 78 వేల కోట్లు అని బిల్డప్ ఇచ్చుడు కాదు.. 2024లో ఇట్లనే చెప్పారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజా జ్యోతి హైదరాబాద్

ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయిందట.. మనం ఈనో తాగాలట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు పెట్టిన హోర్డింగ్‌లను చూసి ఏడ్వాలో.. నవ్వాలో అర్థం కావడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ - మిగతా2లో

# తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా ఈటల!

- ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పజెప్పాలని ఢిల్లీ పెద్దలు ఫిక్స్ అయ్యారంట..
- బీసీ ముఖ్యమంత్రి నినాదం కలిసి రాకపోయినా ఆ వర్గాన్ని ఓన్ చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది
- తాజాగా కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఈటల నియామకం దాదాపు కన్ఫామ్ అయినట్లే

2లో



## ఇది ఎన్నికల ర్యాలీ కాదు..

# ఇది యుద్ధం

## బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ

- రాజ్యంగాన్ని మార్చాదానికి మోదీ ప్రయత్నం
- "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాం
- ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు
- రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు



ప్రజా జ్యోతి హైదరాబాద్/ ఇండోర్

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ తో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాం. ఇది ఎన్నికల ర్యాలీ కాదు? ఇది ఒక యుద్ధం. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోంది. - మిగతా2లో



### మీ పథకాలకు ఏ పేరైనా

# పెట్టుకోండి


- కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదు
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుంది
- సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం
- 6 గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

2

### ఆ కూలీలకూ 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అందించండి

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై ప్రజాప్రయోజన వ్యాజ్యం
- దాఖలు చేసిన నారాయణపేట వాసి
- పురపాలిక రైతు కూలీలకూ పథకం వర్తింపజేయాలంటూ పిటిషన్

2



# ఖాతాల్లో రైతుభరోసా

- రైతుభరోసా డబ్బుల జమ కొనసాగుతోందన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తొలివిడతలో మండలానికో గ్రామంలో సొమ్ము విడుదలచేశామని వెల్లడించిన మంత్రి

ప్రజా జ్యోతి హైదరాబాద్

అర్హులైన రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులను జమ చేసే ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలివిడతలో భాగంగా మండలానికొక గ్రామంలో రైతుభరోసా సొమ్మును విడుదల చేసినట్లుగా వివరించారు. రాష్ట్రంలో 4,41,911 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో నేడు 593 కోట్ల రూపాయలు జమ అయ్యాయని తుమ్మల వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జనవరి 26న రైతుభరోసా పథకం ప్రారంభమైందని తెలిపారు. సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ. 6000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తామన్నారు. రైతు భరోసా పథకం నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. విడుదల చేసిన నిధులు ఈ రోజు రైతుల అకౌంట్లలో జమ చేసినట్లుగా ఆయన వివరించారు. రైతు భరోసా నిధుల విడుదల రెవెన్యూ




గ్రామాల వారీగా జరుగుతుంది కనుక కొన్ని జిల్లాలలో మండలానికి ఒకటి కంటే ఎక్కువ - మిగతా2లో

# వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

- ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం
- విపక్షాలు సూచించిన మార్పులకు తిరస్కరణ
- "మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి
- సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం
- 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం
- జేపీసీ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలు వెల్లడి

2



# ఇదే ఎన్నికల ర్యాలీ కాదు.. ఇది ఒక యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు, రాజ్యాంగాన్ని మార్చాలని మోదీ ప్రయత్నిస్తున్నారు.కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదు.జ ఎందుకంటే ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు. భారతీయ జనతాపార్టీ పేరుతో చలామణి అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారు. ఈ పయుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలి. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఇది రెండు పరివార్ ల మధ్య జరుగుతున్నయుద్ధం. ఒకటి గాంధీ పరివార్? మరొకటి గాడ్సే పరివార్. గాడ్సే పరివార్ వైపు నుంచి మోదీ?గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారు. అందుకే మనమంతా గాంధీ పరివార్ గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలి . రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అన్నారు.

**బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ**

బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదని, బ్రిటిష్ జనతా పార్టీ అంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సంధర్భంగా బీజేపీని ఉద్దేశించి సీఎం సంచలన కామెంట్స్ చేశారు. ముందుగా ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ర్యాలీలో పాల్గొని సీఎం మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఇది ఒక యుద్ధమంటూ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోందన్నారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారన్నారు. ఘజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించిన తరహాలో, రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారన్నారు. కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదని ఎద్దేవా చేశారు.ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు, భారతీయ జనతాపార్టీ పేరుతో చలామని అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిలబడ్డారని సీఎం తెలిపారు. ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలని, ప్రధానంగా యువతీ యువకులు ముందడుగు వేయాలని సూచించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని, ఇది రెండు పరివార్ ల మధ్య జరుగుతున్నయుద్ధం అంటూ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.ఒకటి గాంధీ పరివార్.. మరొకటి గాడ్సే పరివార్ అన్న సీఎం, గాడ్సే పరివార్ వైపు నుంచి మోదీ, గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాటం సాగిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకే మనమంతా గాంధీ పరివార్ గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని, రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సీఎం కోరారు.

## తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా ఈటల!

**హైదరాబాద్ :** తెలంగాణలలో బీజేపీ బీసీ మంత్రాన్నే నమ్ముకుంది గత ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి నినాదం కలిసి రాకపోయినా ఆ వర్గాన్ని ఓన్ చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. అందులో భాగంగా ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పజెప్పాలని ఢిల్లీ పెద్దలు ఫిక్స్ అయ్యారంట.. ప్రస్తుతం ప్రెసిడెంట్ పదవి కోసం పోటీ పడుతున్న వారితో పోలిస్తే ఈటల బెటర్ అని కాషాయ పెద్దలుభావిస్తున్నారంట. అధ్యక్షుడు కావడానికి ఆర్ఎస్ ఎస్ బ్యాక్ గ్రౌండ్ అవసరం లేదంటూ తాజాగా కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఈటల నియామకం దాదాపు కన్ఫామ్ అయినట్లే అంటున్నారు. తెలంగాణ కాషాయ రథ సారథిగా మల్కాజ్‌గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఎంపిక దాదాపు ఖరారైదంట. ఈ నెలాఖరు లోపే దాని పై అధికారిక ప్రకటన, ఈటెల పగ్గాలు చేపట్టడం ఖాయమంటు న్నారు.పార్టీ సంస్థాగత ఎన్నికలు దాదాపు పూర్తవుతున్న క్రమంలో కీలకమైన రాష్ట్ర అధ్యక్ష పదవి ఖరారుపై జాతీయపార్టీ దృష్టి సారిం చింది. ఈటల సారథ్యంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యేక శ్రద్దతో ఉన్నారంట.

# ఇక నుంచి 'ప్రత్యేక' పాలన

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 28తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకవర్గం గడువు ముగియనుంది. దీనికి కూడా ప్రత్యేక అధికారిని నియమిస్తూ ఆయన ఉత్తర్వులిచ్చారు.

**ప్రత్యేక అధికారుల పాలన**

మరోవైపు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ 2021 ఫిబ్రవరిలో పాలకవర్గం ఏర్పడింది. జీహెచ్ఎంసీతో పాటు ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లకు, ఇంకా కొన్ని మున్సిపాలిటీలకు కూడా పదవీకాలం మరో ఏడాదిపైనే ఉంది. బాహ్యవలయ రహదారి వరకూ హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని పట్టుదలతో ఉన్న ప్రభుత్వం శివార్లలో ఉన్న 20 మున్సిపాలిటీలు, 7కార్పోరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే వీటి పరిధిలోని 51 పంచాయితీలను ఆయా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో విలీనం చేసింది. జీహెచ్ఎంసీలో విలీనం చేయబోయే సంస్థలను పక్కనబెట్టి పదవీకాలం పూర్తయినవాటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.

**పంచాయతీలు, జిల్లా పరిషత్ ఎన్నికలు**

పంచాయితీలు, జిల్లా పరిషత్‌ల పదవీకాలం ఇప్పటికే పూర్తయిన సంగతి తెలిసిందే. దీంతో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు. ప్రజలు సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. ఫిబ్రవరి చివరి వారంలో సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందని సమాచారం. గ్రామ పంచాయితీ ఎన్నికలు పూర్తికాగానే ఈ ఒకటి, రెండు నెలల్లో మున్సిపాలిటీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు సమాచారం.

# మీ పథకాలకు ఏ పేరైనా పెట్టుకోండి

**హైదరాబాద్ :** కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోం దన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు.

**ఇంత దుర్మార్గమా?**

"మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది



చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు.

**గద్దర్‌కు ఎట్లా ఇస్తారు..**

పద్మ అవార్డులపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గద్దర్‌కు ఏ ప్రాతిపదికన పద్మశ్రీ ఇవ్వాలంటూ ఆగ్రహంతో ప్రశ్నించారాయన. గద్దర్ భావజాలం ఏంటో అందరికీ తెలుసన్నారు. ఎన్‌కౌంటర్ల పేరుతో పోలీసుల్ని హత్య చేయించారని.. మర్డర్ చేయించినవారికి అనుకూలంగా పాటలు పాడారు.. వందల మంది బీజేపీ కార్యకర్తలను మర్డర్ చేయించారంటూ ఆరోపణలు చేశారు బండి సంజయ్.హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లు మార్చితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా.. కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందని వెల్లడించారు. పరిస్థితి అంతవరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ మేం అన్యాయం చేయబోమనని పేర్కొన్నారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా.. గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని తెలిపారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే.. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే.. అని స్పష్టం చేశారు.6 గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని కామెంట్స్ చేశారు. మండలానికి ఒక గ్రామంలోనే 4 పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల జేబుల నుండి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్.. బంగ్లాదేశ్ నుండి తెచ్చి ఖర్చు చేస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే.. కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా అని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా? అంటూ ఫైర్ అయ్యారు.

## ఆ కూలీలకూ 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అందించండి

తెలంగాణ హైకోర్టులో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది. పురపాలికాల్లో ఉన్న రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం డబ్బులు ఇవ్వడం లేదని నారాయణపేట వాసి గవినోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు చెల్లించేలా పథకం రూపొందించిన ప్రభుత్వం, పురపాలికల్లో ఉంటున్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని కోర్టుకు తెలిపారు. 129 పురపాలికల్లో 8 లక్షల మందికి పైగా రైతు కూలీలున్నారని చెప్పారు. పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ రైతు కూలీలు ఎక్కడ ఉన్నా అందరూ సమానమేనని, గ్రామాల్లో వారికే వర్తింపజేయడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం అన్నారు. అనంతరం హైకోర్టు స్పందిస్తూ, నాలుగు వారాల్లో మున్సిపాలిటీల్లోని రైతు కూలీలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలోకి తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. కాగా జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసింది. వారితో పాటు భూమిలేని రైతు కూలీల ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదును బదిలీ చేసింది. వారు సోమవారం నుంచి వాటిని తీసి వాడుకోవచ్చు. అయితే ఇందరమ్మ ఆత్మీయ భరోసా కేవలం గ్రామాల్లో ఉన్న రైతులకే వర్తిస్తుందని, మున్సిపాలిటీల్లో ఉంటున్న రైతు కూలీలకు వర్తించకపోవడంతో దానిపై ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.

## వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలనకు ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ పలు సవరణలతో బిల్లుకు సోమవారంనాడు ఆమోదం తెలిపింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యారు. జేపీసీ సమావేశానంతరం కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలను వెల్లడించారు. "మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి. సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం. 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం. ఇదే మా చివరి సమావేశం. మెజారిటీ నిర్ణయం ప్రాతిపదికగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. విపక్షాలు సైతం సవరణలు సూచించాయి. ప్రతి సవరణను ఓటింగ్‌కు పెట్టాం. అయితే వారు సూచించిన సవరణలను సమర్ధిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి" అని జగదాంబిక పాల్ తెలిపారు.

**విపక్షాలు అసంతృప్తి**

కాగా, కమిటీలో ఎన్డీయే సూచించిన మార్పులకు ఆమోదం లభించడం, తాము సూచించిన మార్పులు తిరస్కరణకు గురికావడంపై ప్రతిపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని అన్నారు. తమ వాదనలు వినలేదని, నియంతృత్వ ధోరణిలో జగదాంబికా పాల్ వ్యవహరించారని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. "మేము ఏదైతే ఊహించామో ఇవాళ అదే జరిగింది. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించ లేదు. నిబంధలు, విధివిధానాలను పాటించలేదు. సవరణలపై క్లాజ్ బై క్లాజ్ చర్చించాలని మేము కోరినప్పటికీ మమ్మల్ని మాట్లాడనీయలేదు. ఇది ప్రజాస్వామ్యానికి దుర్దినం" అని బెనర్జీ అన్నారు. అయితే బెనర్జీ ఆరోపణలను పాల్ తోసిపుచ్చారు. మొత్తం ప్రక్రియ అంతా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందని, మెజారిటీ అభిప్రాయలను కమిటీ ఆమోదించిందని చెప్పారు. వక్ఫ్ చట్టం-1995లో పలు మార్పులు తీసుకు వస్తూ కేంద్రం గత ఆగస్టులో బిల్లు తీసుకువచ్చింది. అనంతరం బిల్లు పరిశీలనను 21 మంది సభ్యులతో కూడిన జేపీసీకి అప్పగించింది.

# ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

**భోపాల్, జనవరి 27:** ప్రధాని నరేంద్ర మోదీకి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారంటూ ప్రధాని మోదీపై ఆయన మండిపడ్డారు. రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్ వేదికగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు.

ఈ సందర్భంగా మోదీ పాలనలో అంబేద్కర్‌కు జరుగుతోన్న అవమానాన్ని ఆయన వివరించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతోపాటు వయనాడ్ ఎంపీ ప్రియాంక వాద్రా తదితర అగ్రనేతలు హాజరయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం ఈ ర్యాలీకి విచ్చేశారు. దాదాపు 2 లక్షల మంది పార్టీ శ్రేణులు



ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ర్యాలీ గురించి మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు జీతు పట్వారీ మాట్లాడుతూ.. ప్రజల హక్కులు.. మరి ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటంతోపాటు రాజ్యాంగాన్ని రక్షించడమే లక్ష్యంగా చేసుకొని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని నిరంతరం ఆయన ప్రజల మధ్యకు తీసుకు వెళ్తారన్నారు. మరోవైపు స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడం.. రాజ్యాంగాన్ని బలహీన పరుస్తోందంటూ బీజేపీపై కాంగ్రెస్ పార్టీ నేతలు తరచూ ఆరోపిస్తున్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను సైతం బీజేపీ నేతలు అవమానిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని ప్రజల మధ్యకు బలంగా తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ క్రమంలో గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించి.. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా చొచ్చుకు వెళ్లేలా ఆ పార్టీ అడుగులు వేస్తోంది. ఇంకోవైపు నిన్న అంటే.. జనవరి 26వ తేదీ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. బీఆర్ అంబేద్కర్ జన్మించిన మోవ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని పరోక్షంగా విమర్శించారు. కొంత మందికి బీఆర్ అంబేద్కర్ జన్మస్థలం మోవ్ పర్యాటక ప్రాంతమైందంటూ ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక మోవ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించే ర్యాలీలో రాజకీయ ప్రసంగాలపై స్థానిక జిల్లా యంత్రాంగం ఆంక్షలు విధించింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడుతోన్నాయి. ఇది అప్రజాస్వామికమని ఆ పార్టీ నేతలు అభివర్ణిస్తున్నారు.

# ఖాతాల్లో రైతుభరోసా

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల సంఖ్య కనపడుతుందని తుమ్మల స్పష్టం చేశారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా నిధులను జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సాగుయోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేకొనసాగుతుందని ఆయన వివరించారు. మార్చి 31లోపు లబ్ధిదారులందరికీ నిధుల జమ పూర్తిచేస్తామని తెలిపారు.

**రైతు భరోసా నిధులు ఏ జిల్లాకు ఎంత విడుదలయ్యాయంటే :**

ఆదిలాబాద్ జిల్లాలో 17 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 6,411 మంది రైతుల బ్యాంకు భాగాల్లో రూ.14.49 కోట్లు జమ అయ్యాయి.

భద్రాద్రి కొత్తగూడం జిల్లాలో 23 మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

హన్మకొండ జిల్లాలో 12 మండలాల్లో 12 గ్రామాలకు చెందిన 12,545 రైతులకు రూ. 14.30 కోట్లు జమ అయ్యాయి.

జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో 20 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

జనగామ జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 12,320 రైతులకు రూ. 15.91 కోట్లు జమ అయ్యాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 7,073 రైతులకు రూ.8.67 కోట్లు జమ అయ్యాయి.

జోగులాంబ గద్వాల జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 7,829 రైతులకు రూ. 12.47 కోట్లు జమ అయ్యాయి.

కామారెడ్డి జిల్లాలో 22 మండలాలోని 24 గ్రామాలకు చెందిన 9,062 రైతులకు రూ.8.35 కోట్లు జమ అయ్యాయి.

కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 14,226 రైతులకు రూ.15.96 కోట్లు జమ అయ్యాయి.

ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 20,802 రైతులకు రూ.28.42 కోట్లు జమ అయ్యాయి.

కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 4,344 రైతులకు రూ.8.62 కోట్లు జమ అయ్యాయి.

మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 14,611 రైతులకు రూ.18.14 కోట్లు జమ అయ్యాయి.

# పులాజి బాబా 25వ వార్షికోత్సవ కార్యక్రమం

## శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పులాజి బాబా వారి ధ్యాన కేంద్రము ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించిన వార్షికోత్సవం





బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జనవరి 27 : బజార్ హత్నూర్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పులాజి బాబా 25వ వార్షికోత్సవ కార్యక్రమము బజార్హత్నూర్ కేంద్రంలో సోమవారం నాడు శ్రీ సద్గురు పులాజి బాబా గారి తనయుడు శ్రీ కేశవ్ దాదా ఇంగ్లె మాట్లాడుతూ బాబా గారు చూపిన ధ్యాన మార్గంలో నడవాలి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి, అని అన్నారు, ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో బజార్హత్నూర్ పులాజి బాబా ధ్యాన కమిటీ సభ్యులు మరియు స్థానిక ఎస్సై అప్పారావు, కొత్త శంకర్, చట్ల వినీల్, భూమయ్య, మురళి కృష్ణ, చట్ల ఉత్తం,మోహన్, మరియు పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు మరియు ప్రజలు, మరియు, గ్రామస్తులు, మహిళ భక్తులు మండలనాయకులు, వివిధ ధ్యాన కేంద్రము భక్తజనులు, పెద్దలు పిల్లలు పాల్గొన్నారు,

# సీఎం ప్రజావాణి కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలి

-ప్రజా సమస్యల పరిష్కారానికి దగ్గర దారిగా సీఎం ప్రజావాణి

-తొలగిపోనున్న ఆదిలాబాద్ ఆదివాసి గిరిజనుల కష్టాలు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**బోథ్, జనవరి 27 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఆదిలాబాద్ జిల్లాలో రైతాంగం ధరణి సమస్యలు పరిష్కరించడానికి, ఆదివాసి గిరిజన పోడు హక్కుల కోసం, ఉపాధి హామీ పనిలో ఉత్పన్నమవుతున్నసమస్యల పరిష్కారం కోసం, రైతు ఆత్మహత్యలు, విద్యుత్ ఘాతం వల్ల చనిపోయిన వారికి పరిహారం అందకపోతే, తాగునీటి కష్టాలు తొమ్మిది శాఖలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలను గుర్తించి సీఎం ప్రజావాణి అనే పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేశారని సోమవారం జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పేర్కొన్నారు. ఈ క్రమంలో వివరాలను తెలుపుతూ ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి కార్యాలయం చేత ప్రతిరోజు నిఘా పర్యవేక్షణ ఉంటుందని, సమస్యలనువాటిని పరిష్కరించేందుకు పలువురు అధికారులకు అధికారాలు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వీటివల్ల ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఆర్థిక దూర భారం, తగ్గడంతోపాటుగా సమయం కలిసి రానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా ప్రజలందరూ వినియోగించుకొని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి ఇంత గొప్ప కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా వెనుకబడిన మన జిల్లాలో ప్రారంభించడం శుభసూచకమని, దీని ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సెలవు రోజుల్లో తప్ప అన్ని పని దినాల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గాజుల పోతున్న తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్టు ఎస్ అండ్ పిసి నూతన కమిటీ ఎన్నిక.



**నస్పూర్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియాలోని ఐఎన్టియుసి కార్యాలయంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ ఏరియా బ్రాంచ్ ఇంచార్జ్ భీమ్ రవి అధ్యక్షతన సింగరేణి కాంట్రాక్ట్ ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మినిమమ్ వేజేస్ అడ్వైజరి బోర్డు ఛైర్మన్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ హాజరై ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1కోటి 30 లక్షల మంది కాంట్రాక్టు కార్మికుల మెరుగైన వేతనాల పెంపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం – కాంట్రాక్టర్ల కక్ష్య సాదింపు చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ – ఐఎన్టీయూసీ ఎస్ అండ్ పిసి నూతన కమిటీ అధ్యక్షులు – సిరిపురం రాజేష్, ఉపాధ్యక్షులు – దాడి రాజేష్, జాదవ్ భరత్ కుమార్, అజ్మేర పున్నం నాయక్, ఆడెపు అశోక్, ప్రధాన కార్యదర్శి – ఆవుల రమేష్, సంయుక్త ప్రధాన కార్యదర్శి – పెద్ది ఓదేలు, బొద్దుల నరేష్, సహాయ కార్యదర్శి – ఆసంపెల్లి కుమారస్వామి, అబ్బగాని సంపత్ కుమార్, ఛీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ – రాందేనీ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు – ఎం రజనీ కూమార్, పున్నం కుమారస్వామి, లక్కెపురం రవి, నూనె శ్రీకాంత్, నస్పూరో బాపు, రవిందర్ రావు, కోశాధికారి – మైదం రవి లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, కలవేణ శ్యామ్ లు మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి నూతన నాయకత్వం కృషి చేయాలని హితవు పలుకుతూ అలాగే మీ హక్కులు సౌకర్యాల కోసం అగ్ర నాయకత్వం మీ వెన్నంటి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బ్రాంచి ఏరియా కమిటీ, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# పాఠశాలలో షి టీం.. అవగాహన సదస్సు



-మహిళల రక్షణ నే షీ టీం లక్ష్యం

-మహిళలు ఆడపిల్లల కోసమే షీ టీం సేవలు

-ఆడపిల్లలు ఆపద వస్తే డయల్ 100 కు కాల్ చేయండి

-విద్యా సంబంధిత విషయాల కోసమే స్మార్ట్ ఫోన్ ఉపయోగించాలి

-ఆదిలాబాద్ జిల్లా షీ టీం

**బోథ్, జనవరి 27 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ కౌటా 'బి' పాఠశాలలో సోమవారం అదిలాబాద్ జిల్లా 'షీ, టీం ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ బి. సుశీల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు షీ టీం సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ, ఆడపిల్లలు ఏ పని మీద అయినా బయటకు వెళ్లిన సమయంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ అసభ్యకరంగా మాట్లాడిన, ప్రవర్తించిన డయల్ 100 కు కాల్ చేయాలని, విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులు స్మార్ట్ ఫోన్ నుండి అవసరమైన వాటిని సేకరించాలని, ఇతర వ్యక్తులతో చాటింగ్ చేయడం గాని మాట్లాడడం గానీ చేయకూడదు అని, తెలిపారు. ముఖ్యంగా ఫోటోలు దిగడం చేయకూడదని, మీ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదవాలని తమ కోసమే ఆలోచించే తల్లిదండ్రుల మాట వినాలని, చదువుతోపాటు సంస్కారాన్ని నేర్చుకోవాలని, సలహా ఇచ్చారు. మంచి మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులు చెప్పినట్టు వినాలని ప్రయాణంలో ఉన్నప్పుడు టి షేఫ్ యాప్ ను వాడుకోవాలని, సైబర్ క్రైమ్ కోసం 1930 నెంబర్ ను సంప్రదించాలని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి



**జన్నారం జనవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ ):** జన్నారం : ప్రభుత్వ ఉపాధ్యాయులకు నష్టం చేసే కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పీఆర్టియు జన్నారం మండల నాయకులు కోరారు. సోమవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలో స్థానిక తాహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు మండల బాధ్యులు ఉన్నారు.

# రైతు భరోసాకు డేటా ఎంట్రీ చేసుకోవాలి: జన్నారం ఏవో



**జన్నారం జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్ ):** జన్నారం :యాసంగి రైతు భరోసా డాటా ఎంట్రీ కానివారు ఈనెల 31 వరకు ఏవో కార్యాలయంలో సంప్రదించాలని ఏవో సంగీత సోమవారం మధ్యాహ్నం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాటా ఎంట్రీ కోసం పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్సను విధిగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కవన కోకిల బంకట్ లాల్ కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**నార్నూర్ జనవరి 27(ప్రజా జ్యోతి ):** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్నూర్ మండలంలోని తడిహడప్నూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల విషయ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కవన కోకిల బంకట్ లాల్ సేవను గుర్తించి ఆదివారం ఉట్నూర్ ఐటిడిఏ లో ప్రశంసించి అభినందించి ప్రశాంస పత్రమును అందించి అభినందించారు. ఇట్టి ఇట్టి ప్రశంస పత్రాన్ని ఖానాపూర్ శాసన సభ సభ్యులు వెడ్మ భోజ్జు పటేల్ , ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఐఏఎస్ , మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి,ఉట్నూర్ ఐటీడీఏ డిడి జాదవ్ వసంత్ , అకాడమిక్ మానిటరింగ్ అధికారి జగన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా బంకట్ లాల్ అందరికీ పేరుపేరునా ధన్యవాదలు తెలిపారు

# జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

- సంక్షేమ పథకాల జిల్లా ప్రత్యేక అధికారి, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య



**నస్పూర్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సంక్షేమ పథకాల జిల్లా ప్రత్యేక అధికారి, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య అన్నారు. ఆదివారం జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారి జిల్లాలోని నస్పూర్ లో గల సింగరేణి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో చేపట్టిన చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. ప్రజా పాలన, కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాలలో అందిన దరఖాస్తుల ప్రకారంగా అర్హుల జాబితాను రూపొందించి గ్రామ సభలు, వార్డు సభలలో చదివి వినిపించి జాబితాలో రాని అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం అయిన భూములకు సంవత్సరానికి 12 వేల అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో 20 రోజులు, అంతకంటే ఎక్కువ పనిచేసిన వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలకు పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ సభలో పేర్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరపాలని, అర్హులైన వారికి ఖచ్చితంగా సంక్షేమ పథకాల ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# బాసర ట్రిబుల్ ఐటీ లో ప్రొఫెసర్ల ఆందోళన బాట





**బాసర జనవరి 27 (ప్రజా జ్యోతి) :** బాసర ట్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన గత 15 సంవత్సరాల నుండి బాసర ట్రిబుల్ ఐటీ లో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ లుగా విధులు నిర్వహిస్తున్నామని గత ప్రభుత్వం తమల్ని చిన్నచూపు చూసిందని ఆందోళన వ్యక్తపరుస్తూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో సుమారు గంటసేపు బాసర ట్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద నిరసన వ్యక్తపరిచిన సుమారు 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు .యు.జి. సి పే స్కేల్ తో కూడిన గౌరవ వేతనం అందించాలని, బేసిక్ డి ఏ, హెచ్ ఆర్, ఏ తో పాటు 3 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ల డిమాండ్. తమ సమస్యలను తీర్చకుండా నియామకాలకు వెళితే ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం నాయకులు.

# మాతా శిశు మరణాలు అరికట్టాలి



**నార్నూర్ జనవరి 27(ప్రజా జ్యోతి ):** మహిళల్లో రక్తహీనత నివారణ, మాతా శిశుమరణాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఎంహెచ్వో నరేందర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నార్నూర్ పిహెచ్సి లో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో నరేందర్ మాట్లాడుతూ బాలికలు, మహిళల్లో రక్తహీనతకు చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు, బాలికలకు ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. రక్తహీనత కలిగిన వారికి అవసరమైన ఐరన్ ట్యాబ్లెట్స్, ఇంజెక్షన్లను, పౌష్టికాహారం అందించి రక్తహీనతను నివారించేందుకు వైద్య, మహిళా శిశు సంక్షేమ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. హైరిస్క్ ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వైద్యాధికారి , సాధన జితేందర్ రెడ్డి ప్రవీణ్ హెచ్ఈఓ తులషి దాస్, సూపర్వైజర్ చవాన్ చరణ్ దాస్, ఉమ్మడి మండల ఏఎన్ఎం లు ,ఆశ్య వర్కర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఎస్ అండ్ పిసి నూతన కమిటీ ఎన్నిక.

**నస్పూర్, జనవరి 27 (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియాలోని ఐఎన్టియుసి కార్యాలయంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ ఏరియా బ్రాంచ్ ఇంచార్జ్ భీమ్ రవి అధ్యక్షతన సింగరేణి కాంట్రాక్ట్ ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మినిమమ్ వేజేస్ అడ్వైజరి బోర్డు ఛైర్మన్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ హాజరై ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1కోటి 30 లక్షల మంది కాంట్రాక్టు కార్మికుల మెరుగైన వేతనాల పెంపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం – కాంట్రాక్టర్ల కక్ష్య సాదింపు చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ – ఐఎన్టీయూసీ ఎస్ అండ్ పిసి నూతన కమిటీ అధ్యక్షులు – సిరిపురం రాజేష్, ఉపాధ్యక్షులు – దాడి రాజేష్, జాదవ్ భరత్ కుమార్, అజ్మేర పున్నం నాయక్, ఆడెపు అశోక్, ప్రధాన కార్యదర్శి – ఆవుల రమేష్, సంయుక్త ప్రధాన కార్యదర్శి – పెద్ది ఓదేలు, బొద్దుల నరేష్, సహాయ కార్యదర్శి – ఆసంపెల్లి కుమారస్వామి, అబ్బగాని సంపత్ కుమార్, ఛీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ – రాందేనీ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు – ఎం రజనీ కూమార్, పున్నం కుమారస్వామి, లక్కెపురం రవి, నూనె శ్రీకాంత్, నస్పూరో బాపు, రవిందర్ రావు, కోశాధికారి – మైదం రవి లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, కలవేణ శ్యామ్ లు మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి నూతన నాయకత్వం కృషి చేయాలని హితవు పలుకుతూ అలాగే మీ హక్కులు సౌకర్యాల కోసం అగ్ర నాయకత్వం మీ వెన్నంటి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బ్రాంచి ఏరియా కమిటీ, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## కర్నె గ్రామాన్ని మండలం చేయాలని గ్రామస్తులు కలెక్టర్ కు వినతి పత్రం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 27 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మఖ్తల్ మండలం కర్నె గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ గ్రామస్తులు కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతి అందజేశారు. మఖ్తల్ మండలంలో అతి పెద్ద వైశాల్యం,జనాభా గల మా గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. ప్రస్తుతం మఖ్తల్ మండల కేంద్రానికి 12 కీ.మీ. దూరంలో కర్నె గ్రామం ఉందని, గ్రామ జనాభా వెయ్యి కుటుంబాలతో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 5 వేల జనాభా గలదని, అంతేకాకుండా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, పశు వైద్యశాల, విద్యుత్తు సబ్ స్టేషన్,గ్రామపంచాయతీ కార్యాలయము, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మీ సేవా కేంద్రము, కోయస్కి (యస్.బి.ఐ.) బ్యాంక్ కలవని, తమ గ్రామానికి 18 రెవిన్యూ గ్రామాలు మరియు పంచాయతీలతో సుమారు 38 వేల జనాభాతో అన్ని అర్హతలు గల తమ కర్నె గ్రామాన్ని మండల కేంద్రముగా ఏర్పాటు చేయవచ్చని కావున తక్షణమే అధికారులతో అన్ని విధాల చర్యలు చేపట్టి 18 గ్రామాలతో నూతన మండల కేంద్రముగా ఏర్పాటు చేయుటకు ప్రతి పాదనలు ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను గ్రామ ప్రజలు, యువత,రాజకీయ ప్రజా ప్రతినిధులు,మండల సాధన కమిటి సభ్యులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాఘవేంద్ర గౌడ్,ఉప సర్పంచ్ కృష్ణయ్య గౌడ్,విజయ్ కుమార్,భీమేష్,నజీమోద్దీన్ సుదర్శన్,లింగం,మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు రిజర్వేషన్ కేటాయించాలి: మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 27 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జ్యోతి రావు పూలే బీసీ సంఘం కృష్ణ మండల అధ్యక్షులు రాయిచూర్ రాజు ఆధ్వర్యంలో నూతనంగా కృష్ణ మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ వెంకటేష్ సన్మానం చేసి, వారి చేతుల మీదుగా మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలందరూ ఐక్యమై, మనం పొందాల్సిన రాజ్యాధికార ఫలాలు అందరికీ దక్కాలని కాంక్షతో బీసీలలో చైతన్యం తేవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రయత్నం చేస్తున్నాము, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు రిజర్వేషన్ కేటాయించిన తర్వాతే లోకల్ ఎలక్షన్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మార్చి 31వరకు మఖ్తల్ అసెంబ్లీ కమిటీ, 07 మండల కమిటీలు, 28 సెక్టర్ కమిటీలులో ఎస్సీలు బీసీలు ఎస్టీలు మైనార్టీలు అగ్రవాల్ నిరుపేదలు అన్ని రాజకీయ పార్టీలో ఉన్న నాయకులు అందరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక లోకపల్లి భీమేష్ విభజన విభాగం రాష్ట్ర కార్యదర్శి. జ్యోతి రావు పూలే బీసీ సంఘం గూడెబల్లూర్ అధ్యక్షులు బి దేవప్ప, జెకరియా గుడేబల్లూర్ ఉపాధ్యక్షులు, టి రాజప్ప, సి.వెంకటేష్, హిందూపూర్ కురేమెన్ మహేష్ పాల్గొన్నారు.

## ఆత్మకూరు సిఐను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 27 (ప్రజా జ్యోతి):** ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఆత్మకూర్ టి.శివకుమార్ ను మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పనిచేస్తున్న టి శివకుమార్ ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సోమవారం ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఆత్మకూరు పట్టణ ప్రజలకు ఉత్తమ సేవాలు అందించి ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శివకుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నై సాగర్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయం

జలంధర్ రెడ్డి సామాజిక సేవలు హర్షనీయం

మాచారం గ్రామ శ్రీమంతుడు అండపల్లి జలంధర్ రెడ్డి

అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

కౌసల్యా-రామం ఆడిటోరియం ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ జనవరి 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** పుట్టినా ఊరు తల్లిదండ్రుల రుణం తీర్చుకునే విధంగా అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి అండపల్లి జలంధర్ రెడ్డి సామాజిక సేవలు అభినందనీయమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట బాయ్స్ కళాశాలలో అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ జలంధర్ రెడ్డి ఆరు లక్షల 50 వేల సొంత నిధులు వేచించి కళాశాలలో నూతనంగా కౌసల్యారామం నామకరణతో నూతనంగా నిర్మించిన ఆడిటోరియంను స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, అనుష ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎండి జలంధర్ రెడ్డి, గణపతి రెడ్డి, బాయ్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సుహాసిని తో కలిసి ఆడిటోరియం ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆ కళాశాలకు ఏదో ఒకటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో 1977 బ్యాచ్కు చెందిన మాచారం గ్రామానికి చెందిన అండపల్లి జలంధర్ రెడ్డి తమ సొంత నిధులు వెచ్చించి కళాశాలలో ఆరు లక్షల 50 వేల రూపాయల వ్యయంతో కౌసల్య- రామం పేరుతో ఆడిటోరియం నిర్మించడం అభినందనీయమని, హర్షించదగ్గ విషయమని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ వ్యాఖ్యానించారు. అదేవిధంగా పుట్టిన ఊరు మాచార గ్రామంలో సొంత నిధులు 5 కోట్ల రూపాయలు వెచ్చించి శ్రీరామ మందిరం గ్రామంలో బీటీ రోడ్ గ్రామంలోని పాఠశాలను పునరుద్ధరణ పేరుతో అప్డేట్ చేయడంతో పాటు వృద్ధులు కంటిచూపుతో బాధపడకుండా 25 లక్షల రూపాయలు వేచించి కంటి శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కొని యాడారు.



అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు పది లక్షల రూపాయలు వెచ్చించి టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అందరూ ఒకటే దగ్గర భేద అభిప్రాయాలు లేకుండా చదివే విధంగా అచ్చంపేట నియోజకవర్గం రాయిచేడ్ గ్రామ సమీపంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను శంకుస్థాపనలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతంలో డిగ్రీ కళాశాలతో పాటు పీజీ కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి మాసం నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. పూర్వ విద్యార్థులైన ఎండి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కళాశాలలో చదువుకొని నేడు జాతీయ స్థాయి కాంట్రాక్టర్ గా ఎదగడం జరిగిందని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఏదైనా ఆశయం సాధించాలంటే దానికి తగ్గట్టుగా ప్రణాళిక వేసుకొని ముందుకు వెళితే విజయాలు వైపు దూసుకోపోవడం సులభతరమని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కళాశాలకు ఆర్వో ప్లాంట్ తో





పాటు

పూర్వ విద్యార్థులైన మేము కంప్యూటర్లతో పాటు కళాశాలకు ఆడిటోరియం ఉండాలనే సంకల్పంతోనే ఈ ఆడిటోరియం నిర్మాణం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తమ వంతుగా సామాజిక సేవలో భాగంగా ఈ ప్రాంతానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా పూర్వ విద్యార్థి అయిన రాష్ట్ర విద్యా సంస్థల మౌలిక వసతుల మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తో మాట్లాడి ఈ కళాశాల నూతన భవనానికి ఏర్పాటుకు తమ వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులైన అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి జలంధర్ రెడ్డి గణపతి రెడ్డికి స్థానిక ఎ మ్మెల్యే వంశీకృష్ణ ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాతో పాటు బొకే ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎండి జలం ధర్ రెడ్డి, గణపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీని వాసులు, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని ఉపాధ్యాయులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 27 (ప్రజా జ్యోతి):** రైతన్నకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మఖ్తల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రహించి క్వింటాలుకు రూ.7550/- మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో మన పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరుకు చాలామంది రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని



తీసుకెళ్తున్నారు. మరి కొంతమంది రైతులు రవాణా చార్జీలకు భయపడి స్థానిక వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు విక్రయించిన నష్టపోవద్దన్న ఉద్దేశంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడంతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన మఖ్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గం రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రతి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ లోనే ప్రభుత్వం మద్దతు ధరలకు రైతులు విక్రయించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధామ్మ,మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,వైస్ చేర్మెన్ గణేష్ కుమార్,దేవరమల్లప్ప,కోళ్ళ వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసులు,రంజిత్ రెడ్డి,మొహమ్మద్ ఫయాజ్, సలాం, విష్ణువర్ధన్ రెడ్డి ,నాగరాజు,శంకర్లింగం,బాలప్ప,మహేష్, నాగప్ప, తదితర డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల కోసం....
# గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులు 3527



ఎంపీడీవో పద్మావతి

**అలంపూర్, జనవరి 27(ప్రజా జ్యోతి) :** ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు మండలంలో సజావుగా కొనసాగాయని ఎంపీడీవో పద్మావతి తెలిపారు. గ్రామ సభలో ప్రభుత్వ పథకాల కోసం గ్రామాల వారిగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల వివరాలను సోమవారం ఎంపీడీవో వివరించారు. ఎంపీడీవో తెలిపిన వివరాల ప్రకారం... మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈనెల 21 నుండి 24 వరకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా అంశాలపై గ్రామ సభలు కొనసాగాయి. 14 గ్రామపంచాయతీలలో కొత్త రేషన్ కార్డు కోసం 1127, మార్పు చేరుకుల కోసం 817 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం 828, ఆత్మీయ భరోసా కోసం 724, రైతు భరోసా కోసం 31 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందులో క్యాతూరు గ్రామం నుండి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కొత్త రేషన్ కార్డు కోసం క్యాతూరు గ్రామం నుండి 492, మార్పు చేర్పుల కోసం 293 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం భీమవరం గ్రామం నుండి అధికంగా 187 దరఖాస్తులు వచ్చా యి. క్యాతూరు గ్రామం నుండి ఆత్మీయ భరోసా కింద 206 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలి పారు. మండలంలోని గొందిమల్ల గ్రామంలో నా లుగు ప్రభుత్వ పథకాలను ప్రారంభించారు. ఇందులో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఇందులో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 67 మంది దరఖాస్తు చేసుకోగా 59 మందిని గుర్తించారు. రేషన్ కార్డు కోసం 61 మంది దరఖాస్తు చేసుకోగా 43 మందిని అర్హులుగా గుర్తించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 379 దరఖాస్తులను సర్వే చేయగా అందులో అర్హులైన లబ్ధిదారులుగా ఎంతమందిని గుర్తించారో తెలపలేదు. కొత్తగా మరో 10 దరఖాస్తులు తీసుకున్నట్టు తెలుస్తుంది. ఆ గ్రామానికి సంబంధించిన రైతు భరోసా వివరాలు తెలపలేదు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 27 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలను సోమవారం మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలని, బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు బోధిస్తే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారు. బోధనా పరికరాలను బోధనలో ఉపయోగించడం వల్ల విద్యార్థి తాను చదువుకున్న దీర్ఘకాలం పాటు జ్ఞాపకం ఉంచుకుంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశాలలోని విద్యార్థులను అడిగి వారి మేధాశక్తిని పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విని అందరు విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధంచాలని విద్యార్థులను కోరారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలో తిరుగుతూ, పాఠశాలలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. ,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెన్నయ్య సాగర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ ఆటలో గెలుపు పొందిన వారికి బహుమతులు అందజేత



-క్రీడలుఆత్మవిశ్వాసాన్నిమానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 27:**మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ మరియు బి ఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంత్ నాయుడు ఆధ్వర్యంలో తాటికుంట గ్రామంలో వాలీబాల్ అట నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుమతి దాత పెద్ద మధుసూదన్ గౌడ్,తాటికుంట మాజీ ఉప సర్పంచ్ వీరేష్ గౌడ్, కుర్వ సోమన్న,కర్వ అంజి మోహన్ గౌడ్, పుణ్యమూర్తి మరియు కిరణ్ లు పాల్గొని బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



**తొర్రూరు, జనవరి 27 ( ప్రజా జ్యోతి ) :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ), మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న డిమాండ్ చేశారు. టీయూసిఐ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా సోమవారం తోరూర్ మున్సిపల్ ఆఫీసు ముందు కార్మికుల ధర్నా నిర్వహించి కమిషనర్ శాంత కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 2016 లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల వేతనాలు ప్రతినెల ఐదో తారీఖున ఇస్తూ 26000 ఇవ్వాలని అన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కార్మికుల జీవితాలను కొవ్వొత్తిలా కరిగించుకుంటున్న మున్సిపల్ నీ పర్మినెంట్ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి,నాయకులు కుమార్,ఉప్పలయ్య ,చంద్రమ్మ శివ ,నరసింహ, సోమయ్య శేఖర్, మురళి,రాములమ్మ, నరసమ్మ ,యాకమ్మ, సోమక్క తదితరులు పాల్గొన్నారు.

# బండ పెల్లి వెంకటయ్య మృతి తీరని లోటు.



మాజీ ఎం.పీ.పీ అనిమిరెడ్డి.

**రాయపర్తి ,జనవరి 27, ప్రజా జ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంరాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ పల్లి వెంకటయ్య సోమవారం అనారోగ్యంతో మరణించగా వెంకటయ్య పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి సదా శ్రీను,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పాము మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే జీఎం ను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



ఎమ్మెల్యేలు కడియం, నాయిని.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 27, ప్రజా జ్యోతి.:** రైల్వేస్టేషన్ నుండి బోడగుట్ట వైపున ఫుట్ ఓవర్ బ్రిడ్జిని, రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు అండర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వే భవన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జీఎం అరుణ్ కుమార్ జైన్, డీజీఎం ఉదయ్ నాథ్ కోట్లతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య సమావేశం అయ్యారు. ఖాజీపేట రైల్వే డివిజన్ మరియు కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్ళాలంటే కాజీపేట మీదుగా వెళ్లాల్సి ఉంటుందని ప్రజా రవాణా దృష్ట ప్రజలు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బోడగుట్ట ప్రాంతానికి దాదాపు ఒక కి.మీ దూరంలో ఉన్న ప్రసిద్ధ దర్గా "హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ ఉందని తెలిపారు. భారతదేశం నలుమూలల నుండి వేలాది మంది ప్రజలు ఈ దర్గాను సందర్శిస్తారని తెలియజేసారు. రైల్వేస్టేషన్ నుండి బోడగుట్ట వైపున ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మరియు రైల్వే సమీపంలోని రోడ్డు అండర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని రెల్వే జీఎం గారిని అభ్యర్థించారు. ఖాజిపేట ప్రజల కోరిక కాజిపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా పై అంశలపై జీఎం అరుణ్ కుమార్ జైన్ గారు సానుకూలంగా స్పందిస్తూ కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి స్థల కేటాయింపు విషయాన్నీ పరిశీలిస్తానని, అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మరియు రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అతి త్వరలో మంజూరు చేసేందుకు కృషి చెస్తానని తెలిపారు.

# 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వెయి గొంతులు సభకు మాస్ మద్దతు

మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్

**వర్ధన్నపేట జనవరి 27 (ప్రజా జ్యోతి ):** మాదిగ మాదిగ ఉప కులాలు అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని. మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని హంటర్ రోడ్డు ప్రాంతంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 7న హైదరాబాద్



నగరంలో జరగనున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తలపెట్టిన లక్ష డబ్బులు, వెయి గొంతులు భారీ సభకు మాదిగల ఐక్య సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభ విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం సంఘం తరఫున హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్ నాయకులు ధర్మారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దుచేయాలని నిరసన వినతిపత్రం

**మంగపేట, జనవరి 27(ప్రజా జ్యోతి ):**పిఆర్టియు టి ఎస్ మంగపేట మండల శాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య ఆధ్వర్యంలో సోమవారం భోజన విరామ సమయంలో తహసిల్దార్ మంగపేట కార్యాలయలో యూనిఫైడ్ పెన్షన్ స్కీం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఉపాధ్యాయ ,ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమును అమలు పరచాలని నిరసన తెలియజేసశారు. అనంతరం తాహశీల్దార్ మంగపేట కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పార్థసారథి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండలశాఖ అధ్యక్షులు చందా భద్రయ్య మాట్లాడుతూ




ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఏప్రిల్ ఒకటి 2025 నుండి అమలు చేయబోతున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ లో చేరకుండా పాత పెన్షన్ స్కీమును ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలు పరచాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్దెల నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు చేరాల రాజేశ్వరరావు, మహిళా ఉపాధ్యక్షురాలు మాధురి దేవి, ఉపాధ్యక్షులు ఎస్ క్రాంతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాసర్ల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్క నర్సింగా రావు ,మాజీ ప్రధాన కార్యదర్శి చింత లక్ష్మీనారాయణ, సీనియర్ కార్యకర్తలు జె.వెంకటేశ్వర్లు, సునీత ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి

ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**పాలకుర్తి జనవరి 27 ( ప్రజా జ్యోతి )** బడుగు బలహీన వర్గాలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన క్యాలెండర్ ను సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి, వారి త్యాగాలను మరువ లేనివని గౌడ కులం నైపుణ్యాలకు,వారసత్వ సంపదకు తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకత ఉందన్నారు.గౌడ కుల సమాజం ప్రతిష్టాత్మకమైన భూమికను నిర్వహించిందని, ఆర్థికంగానే కాకుండా సామాజిక అభివృద్ధిలో కీలకంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులం సంక్షేమానికి కృషి



చేస్తోందని, కుల వృత్తులు, గౌడపల్లి నిర్మాణాలు,అభివృద్ధి కార్యక్రమాలకునిధులు మంజూరు చేస్తామన్నారు.గౌడ కుల యువత నాయకులు చరిత్రను స్మరించుకొని, సమాజ సంక్షేమం కోసం విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు, మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# అంతిమ యాత్రలో పాల్గొన్న గుమ్మడి



**మంగపేట, జనవరి 27(ప్రజా జ్యోతి ):**మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు సోదరుడు చౌలం నర్సింహారావు ఆదివారం గుండెపోటుతో మరణించారు. అయన స్వగృహం నడిమిగూడెం లో జరిగే అంత్యక్రియలకు మాజీ జడ్పిటీసి, కాంగ్రెస్ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య హాజరై నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వెంగల బుచ్చి రెడ్డి, సారయ్య, మాజీ యంపిటిసి చౌలం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రమణక్క పేటలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక దందా

క్వారీ ఒకదగ్గర నిర్వహణ ఒకదగ్గర

సొసైటీ పేరుతో పర్మిషన్ పట్టా క్వారీలో ఇసుక తొలకం

ప్రభుత్వ నిబంధనలు పాటించని క్వారీలను మూసివేయలి.

ఏఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్లసుమన్

**మంగపేట, జనవరి 27(ప్రజా జ్యోతి ):**ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమణక్క పేట గ్రామ పంచాయతీ పరిధిలో కొమురం భీమ్ ఇసుక సొసైటీ పేరుతో క్వారీ నిర్వహణ జరుగుతుంది ఇక్కడే వాడగూడెం పేరుతో రమణక్క పేట రెవెన్యూ పరిధిలోని పట్టా ఇసుక క్వారీ నిర్వహణ జరుగుతుంది. దీనినే ఆసరగా చేసుకున్న రెయిజింగ్ కాంట్రాక్టర్ వెంకటాద్రి,నరేందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, రవి చౌదరి, అధికారంలో ఉన్న కొందరు రాజకీయ పెద్దలను ఉపయోగించుకొని మాకు ఇసుక దందాలో ఏవరు అడ్డులేదని రమణ క్క పేట సొసైటీ పేరుతో ఆన్ లైన్ పెట్టించుకొని పట్టా క్వారీలోని ఇసుకను ప్రతి రోజు దొంగచాటుగా పంపిస్తున్నరు క్వారీల నిర్వహణ మీద టీఎస్ఎం డీసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో దందాకు అడ్డేలేకుండా పోయింది .వాస్తవానికి రమణక్క పేట సొసైటీకి గోదావరినుండి స్టాక్ పాయింట్ కు ఇసుక తొలకానికి ఈసీ పర్మిషన్ లేకున్నా రాత్రి సమయంలో భారీ వాహనాలు భారీ యంత్రాలతో ఇసుక తొవ్వకాలు జరుపుతున్నారు.అదేవిధంగా పట్టా క్వారీలో ఏటువంటి నిబంధనలు పాటించకుండా లోతైన గోతులు తీసి ఇసుక తొలకలు జరుపుతున్నారు. గోదావరిలో పట్టా భూములలో ఇసుక మెట వేస్తే అయొక్క ఇసుకను తొలగిస్తే మళ్ళీ పంట






వేసుకునే అవకాశం ఉంటేనే ఇసుక తవ్వకాలు జరపడానికి పర్మిషన్ ఇవ్వాలి కానీ ఎటువంటి నిబంధనలు పాటించటం లేదు.ఇకనైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నిబంధనలు పాటించని సొసైటీని పట్టా క్వారీ మీద విచారణ జరిపి ఆపాలని నిర్వహణదారుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వేల గొంతుకలు లక్ష డప్పు చప్పుళ్ళు జయప్రదం కై విరాళాల సేకరణ..





**భీమదేవరపల్లి జనవరి 27 ప్రజా జ్యోతి....** ఫిబ్రవరి 7న హైదరాబాదులో మాదిగ రిజర్వేషన్ లకు అనుకూలంగా చేపట్టనున్న వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమం జయప్రదం కై ముల్కనూర్ దళిత సంఘాలు ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం వర్గీకరణ పోరాటాన్ని ముందుకు తీసుకెళుతున్న మందకృష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ అనుకూలంగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి అయ్యే విషయాన్ని ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ ప్రెస్ కొమరయ్య, మాడుగుల అశోక్, మాడుగుల గోపి, ఎల్తూరి ప్రేమ రాజ్, మాడుగుల తిరుపతి, స్వామి, వేణు, రాజు,శంకర్ , కండి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి..

**పరకాల, జనవరి 27, ప్రజా జ్యోతి.:** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి సోమవారం రోజు ఉదయం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,



యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్,థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీ**

**ప్రతి ల్యాబ్ లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**లేనిపక్షంలో పరీక్ష కేంద్రాలను రద్దు చేస్తాం**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఈనెల 29 నుండి ఫిబ్రవరి 22 వరకు, అలాగే మార్చి 5 నుండి మార్చి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.





ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణపై సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమం అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న ఇంటర్మీడియట్ రెగ్యులర్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా ప్రతి ల్యాబ్ లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుందని, ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో తప్పనిసరిగా యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని ఒక వేళ లేనట్లయితే ఆ కళాశాలలకు ప్రాక్టికల్, థియరీ పరీక్షల కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈనెల 29న ఎథికల్, హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్, 30న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్, ఈనెల 31, ఫిబ్రవరి 1న ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 3 నుండి 22 వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రతిరోజు రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు రెండు పూటల ఉదయం 9 నుండి 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, బందోబస్తు, జిరాక్స్ కేంద్రాల మూసివేత ,144 వ సెక్షన్ విధింపు, తదితర విషయాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రునాయక్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# సమరయోధుడికి...ఘన నివాళి

**కాంగ్రెస్ పార్టీకి గంగాధర్ సేవలు మరువలేనివి - ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ):** స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరునగరు గంగాధర్ పార్టీ చేసిన సేవలు మరువలేనివని మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. గంగాధర్ వర్ధంతి సందర్భంగా సోమవారం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చౌక్ వద్ద గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ చివరి శ్వాస వరకు బడుగు బలహీన వర్గాల కోసం,పార్టీ ఎదుగుదల కోసం పనిచేసిన వ్యక్తి గంగాధర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్



నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దైద సంజీవరెడ్డి, పగిడి రామలింగయ్య యాదవ్, మెరుగు రోశయ్య, ఉబ్బపల్లి సోములు,



కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, తలకొప్పుల సైదులు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమేష్, చిల్లంచర్ల శ్రీనివాస్, ఇలియాస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాటయోధుడికి ' పద్మశ్రీ ' పట్ల హర్షం

**దళిత సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం**

**మిర్యాలగూడ, జనవరి 27,( ప్రజాజ్యోతి ):** జాతి అభ్యున్నతి కోసం, సమాజం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి భారత ప్రభుత్వం ' పద్మశ్రీ 'ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.... సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ లు మాట్లాడుతూ జాతి కోసమే కాకుండా సామాజిక సమస్యలపై పోరాడి ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు కారణమైన మందకృష్ణ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అభినందనీయ మన్నారు. పాలాభిషేకం అనంతరం, బాణాసంచా కాల్చి మిఠాయి లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ , వై హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్జగిరి అంజయ్య , దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ ,రేవూరి వీర ప్రతాప్, ఆకారపు రాములు , దైద కిరణ్ కుమార్,దైద రవికుమార్, పోలేపాక సురేందర్,ఉబ్బపల్లి శంకర్,దైద గోపి, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ , రాంనాగయ్య,మహంకాళి సురేష్ ,దైద సురేష్, ఖాజా, సైదులు, గూడపూరి విజయ్, కొత్తపల్లి సైదులు, దైద శరత్ కుమార్,అవిరెండ్లసందీప్, చిలుముల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి

**పాతబడిన అంగన్వాడీ కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాలి**

**రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పుష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** పాతబడిన అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పాతబడిన అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాల్సిందిగా ఆమె ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స మావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా అధికారుల సమ్మిలిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి ప్రారంభించిన రై తు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లాలోని అం దరూ రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జిల్లా స్థాయితో పాటు, మండల గ్రామస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతంగా చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పాత అద్దె భవనాలలో నిర్వహిస్తున్నట్లయితే పడిపోయేందుకు అవకాశం ఉందని, దానివల్ల పిల్లలకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నందున వెంటనే కొత్త భవనాలలో కి మారాలని ఆమె సూచించారు. అలాగే జిల్లాలోని పాత భవనాలలో నిర్వహించే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం సుమారు119 మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జంతువులపై క్రూరత్వాన్ని ప్రదర్శించకుండా అవగాహన కల్పించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన...ఏఈ ప్రదీప్



**గరిడేపల్లి,జనవరి 27(ప్రజా జ్యోతి):**సీసీ రోడ్డు నిర్మాణ పనుల ఏఈ ప్రదీప్ పరిశీలించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో MRR నిధులతో సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబు షాపురం నుంచి వెలిదండ గ్రామాల డబుల్ రోడ్డులో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ నాణ్యతన ఏఈ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరావు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెనగాని సాంబయ్య,మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు,సర్పంచ్ కోటయ్య,వీసాల వెంకటేశ్వర్లు, చెనగని రాములు,సిపిఎం మండల కార్యదర్శి యానాల సోమయ్య,గుండు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి కుర్చీలు అందజేత



**గరిడేపల్లి,జనవరి 27(ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీకి కుర్చీలు అందించారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సీత్లతండ గ్రామ పంచాయతీకి అదే గ్రామానికి చెందిన గుగులోతు నాగరాజు నాయక్ పది కుర్చీలను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ప్రతి సంవత్సరం ఎంతో కొంత సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో సాయం చేయడం వాళ్ల గ్రామ అభివృద్ధికి తోడ్పడి,పుట్టిన ప్రాంతం రుణం తీరుచ్చుకోవాలన్నారు.

# పోలేపాక రామచంద్రు ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి



**తుంగతుర్తి, జనవరి 27,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గ అక్షిత రిపోర్టర్ పోలేపాక రామచంద్రు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి రేగటి రవి సోమవారం పరామర్శించారు. రామచంద్ర తండ్రి బిక్షం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రేగటి రవి సోమవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో రామచంద్రు నివాసంలో బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రేగటి రవి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, కొండగడుపుల శ్రీకాంత్, ఆకారపు ఎల్లయ్య, గడ్డం శివ,ముత్తిలింగం, తడకమల్ల నాగయ్య, తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.



**నడిగూడెం, జనవరి 27 ,ప్రజా జ్యోతి:** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో నడిగూడెం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోసే ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షులుగా బాణాల వెంకట్ ఉపాధ్యక్షుడిగా అనిల్ ప్రధాన కార్యదర్శిగా స్వామినీ నియమించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుగురి సైదులు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు...

# చెరుకు రైతుల బెల్లం తయారీకి విస్తృత ఆదరణ



**రాజంపేట (బిక్కనూర్) జనవరి 27 (ప్రజా జ్యోతి):** బిక్కనూర్ ప్రాంతంలో చెరుకు రైతులు బెల్లం తయారీని పునరు ద్ధరించారు. గతంలో నల్ల బెల్లం ఉత్పత్తి మరియు విక్రయాలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం వల్ల ఈ వృత్తి దెబ్బతిన్నప్పటికీ, ప్రస్తుతం మార్కెట్లో మంచి బెల్లం కొరతను చూసి స్థానిక రైతులు తమ స్వంత బావుల వద్ద ప్రకృతి సహజ పద్ధతుల్లో బెల్లం తయారీకి శ్రీకారం చుట్టారు. ఈ బెల్లం స్వచ్ఛమైనది మరియు రసపదార్థాలతో నిండినదిగా ఉండటంతో ప్రజలు దీన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. రైతుల ఈ కొత్త ప్రయత్నం వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే కాకుండా, ప్రజల అవసరాలను తీర్చడంలో దోహదపడుతోంది. చెరుకు రైతులు మాట్లాడుతూ, మేము తయారుచేస్తున్న బెల్లం పూర్తి సహజమైన పద్ధతిలో తయారవుతుంది. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మార్కెట్‌లో బెల్లం కొరతను తీర్చడానికి ఇది మంచి పరిష్కారమని భావిస్తున్నాం, అని తెలిపారు.

# పెండింగులో వున్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని, కేజీబీవీ సిబ్బందికి ఇస్తున్న పద్ధతిలోనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఉన్న మోడల్ స్కూల్ హాస్టళ్ళల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు గత 05 నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా విద్యాశాఖలో బడ్జెట్ ఉన్నా, వీరికి వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే వీరికి అతి తక్కువ వేతనాలు ఉన్నాయనీ, అవి కూడా నెలల తరబడి రాకపోవడంతో వారి కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ హాస్టల్స్ ను కేజీబీవీ హాస్టల్స్ గానే పరిగణిస్తున్నారన్నారు. కానీ వీరికి కేజీబీవీ తరహాలో వేతనాలు రావడం లేదన్నారు. ఇప్పటికైనా కేజీబీవీ సిబ్బందికి ఇస్తున్న పద్ధతిలోనే మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు పేరోల్ కేటాయించి, వేతనాలు ఇవ్వాలన్నారు. వారు ఇతర సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తెన్న, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి.ప్రశాంతి, నాయకులు రజియాబేగం, హారిక, స్వర్ణలత, సత్యశీల, మమత, వాణి, మానస, చిట్టి, సుచేంద్ర, గంగాదేవి, వెంకన్న, రాజేశ్వర్, రమేష్, కిషన్, మురళి పాల్గొన్నారు.


# చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్తపూర్వ గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశము డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని తెలియజేస్తే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఆర్ఎంపి ,పిఎంపీలు రిఫర్ చేసిన ప్రీస్క్రిప్షన్స్ ని ఏ స్కానింగ్ సెంటర్ వైద్యులు కూడా సమ్మతించి స్కానింగ్ చేయరాదని, ఆర్.ఎం.పి పిఎంపీలు వారి నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ప్రథమ చికిత్స కేంద్రాలుగా కొనసాగించాలన్నారు. మెడికల్ షాపుల్లో ఆబార్షన్ కొరకు వాడే ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు లేనిదే అమ్మ రాదని తెలియజేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, లేనిచో వారికి రిజిస్ట్రేషన్ కానీ, రినెవల్స్ కానీ చేయడం జరగదు అన్నారు. అదేవిధంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను పిసిపి ఎన్డిటి చట్టంపై , బ్రూన హత్యలపై, ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటి బచావో బేటి పడాఓ పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ మరియు మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో ,ఐకెపి, మెప్మా ,డిఆర్డిఏ నెలవారి సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో మొత్తం ఆరు టీం ల ద్వారా జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నూతనంగా స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం ఒక దరఖాస్తు, స్కానింగ్ సెంటర్ రెన్యువల్ కోసం ఏడు దరఖాస్తులు రావడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో రేడియాలజిస్ట్ డాక్టర్ దీప్తి, పిల్లల వైద్యులు డాక్టర్ హరిప్రియ, గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి ప్రియ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంజన, డాక్టర్ సమత, డాక్టర్ రాకేష్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుప్రియ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, మహిళఎన్జీవో పద్మాసింగ్, ఆరోగ్య చైతన్య వేదిక నుండి ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా మాధురి, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి సౌమ్య, డెమో నాగలక్ష్మి , డిహెచ్ఈ జి వేణుగోపాల్ ,దేవేందర్ హాజరయ్యారు.

# యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

## -మహిళ కడుపులో కంతి (6.75 కిలోలు) తొలగించిన వైద్యులు







**రాజంపేట (యెల్లారెడ్డి) జనవరి 27 (ప్రజా జ్యోతి) :** యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సోమవారం అరుదైన, విజయవంతమైన శస్త్రచికిత్స జరిగింది. గుంకుల్ గ్రామానికి చెందిన శ్రీమతి అబేదా బేగం (శబ్బేర్ సతీమణి), గత ఆరు నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, పలు స్థానిక వైద్యులను సంప్రదించినా సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఆపరేషన్ కారణంగా ప్రాణాపాయం తప్పింది2025 జనవరి 25న ఆమె వైద్యుల సిఫారసుపై యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చేరుకున్నారు. వైద్యులు ఆమెకు అబ్డోమినల్ స్కానింగ్ మరియు సీటీ స్కాన్ నిర్వహించి, కడుపులో 6.75 కిలోల బరువు ఉన్న అండాశయ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితి తక్షణమే శస్త్రచికిత్స అవసరమని డాక్టర్లు తేల్చిచెప్పారు. ఆపరేషన్ విజయవంతం చేసిన వైద్య బృందం సోమవారం ఉదయం నిపుణులైన వైద్య బృందం ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ రవీంద్ర మోహన్ (శస్త్రచికిత్స నిపుణుడు), డాక్టర్ సిద్ధిరాములు, డాక్టర్ మక్బుల్ (మోరిగింపు నిపుణులు), ఆసుపత్రి సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం రోగిణి ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలిపారు. జాగ్రత్తలు మరియు సూచనలుతీవ్ర శరీర నొప్పులు లేదా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయడం వలన ఇలాంటి సమస్యలు ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. వైద్య సేవల ప్రాధాన్యతవైద్యుల నైపుణ్యం, ఆసుపత్రి సదుపాయాలు మిళితమై ఈ ఆపరేషన్ విజయవంతమవడం యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రాంత ప్రజల నమ్మకానికి కేంద్రంగా నిలిపింది. ప్రజలు తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# విద్యార్థుల కోసం క్రీడలు నిర్వహించడం అభినందనీయం

## ... వెల్ నె స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు క్రికెట్ లీగ్

## ... ప్రారంభించిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.








**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అలాంటి క్రికెట్ లీగ్ వెల్నెస్ హాస్పిటల్స్ నిర్వహించడం అభినందనీయం అని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ ను ఎండి సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొదు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 24 టీమ్స్ పేర్లు నమోదు చేసుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి క్రికెట్ ను మొదటి రోజు అట్టహాసంగా ప్రారంభించారు. బ్యాటింగ్ చేస్తూ చదువుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని గమనించి క్రికెట్ లీగ్ ను ఏర్పాటు చేసిన వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బొదు అశోక్ కుమార్ ను అభినందిస్తూ, ఆశీర్వదిస్తున్నామన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ఈ క్రీడలలో పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు హెల్త్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, నిర్మల్ నుంచి వివిధ కళాశాలలు క్రికెట్ లో పాల్గొనడం చూస్తుంటే రాబోవు రోజుల్లో ఉమ్మడి జిల్లా నుంచి గొప్ప క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదుగుతారని నమ్మకం కలుగుతుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. హైదరాబాదులో వెల్నెస్ హాస్పిటల్ ఎన్నో వైద్య సేవలు అందిస్తుందని, నిజామాబాద్ లో ఏడవ బ్రాంచ్ ను ఏప్రిల్ లో ప్రారంభించడం జిల్లా ప్రజలకు సువర్ణ అవకాశమన్నారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం రెండవ మ్యాచ్ ను రూరల్ ఎం అర్ ఓ నాగర్జున విచ్చేసి టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, క్లస్టర్ హెడ్ భార్గవ్, జీఎం మన్నె రాజేష్, వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోండి



.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**రాజంపేట (కామారెడ్డి) జనవరి 27 (ప్రజా జ్యోతి) :** కామారెడ్డిలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, వివిధ శాఖల్లో పెండింగులో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి అంశాలపై వివరాలు: ఇప్పటి వరకు 19,501 అర్జీలు అందగా, 18,838 అర్జీలను పరిష్కరించగా, ఇంకా 663 అర్జీలు పెండింగులో ఉన్నాయని తెలిపారు. సోమవారం కొత్తగా 71 అర్జీలు వచ్చాయని వెల్లడించారు. పెండింగులో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పథకాల అమలుపై దృష్టి:

కలెక్టర్ అందించిన వివరాల ప్రకారం: 1. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. 2. రేషన్ కార్డుల కోసం వచ్చిన కొత్త దరఖాస్తులను పరిశీలించాలని, ఇళ్లకు సంబంధించిన ఫిర్యాదులను ఫిజికల్ గా పరిశీలించాలని ఆదేశించారు. 3. ఒకే కుటుంబానికి రెండు లేదా మూడు ఇండ్లు మంజూరైనట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో, పంచాయతీ కార్యదర్శులు మరలా లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించాలని తెలిపారు. వ్యతిరేక వార్తలపై చర్యలు: దినపత్రికల్లో వస్తున్న వ్యతిరేక వార్తలపై వెంటనే స్పందించి, రీజాయిండర్లు పంపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారుల భాగస్వామ్యం:ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ తదితర అధికారులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం విజయవంతం చేసినందుకు అభినందనలు:76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.


# పిల్లలలో పోషక లోపం నివారించడంపై ఐకేపీ శిక్షణ



**రాజంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి) :** రాజంపేట మండలంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో పోషక లోపం లేకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఐకేపీ డీపీఎం రమేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో గ్రామ సంఘ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, పోషక లోపం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలలో తీవ్ర ఆటంకాలు ఏర్పడతాయి. దీన్ని నివారించేందుకు తల్లిదండ్రులకు ఈ సమస్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. శిక్షణలో ముఖ్యాంశాలు: పోషకాహారం సదుపాయం వివరాలు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు గ్రామ సంఘ సభ్యుల పాత్ర ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాంపత్య జీవనానికి శివపార్వతులె ఆదర్శం

## ... అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఇందూర్ భక్త బృందం కమిటీ ఆధ్వర్యంలో వినాయక నగర్ బస్వ గార్డెన్ లో గత ఏడు రోజులుగా బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ చే శ్రీ శివ పురాణ ప్రవచనములు జరుగుతున్నాయి. సోమవారం చివరి రోజు శివపార్వాతుల కళ్యాణనికి వేల సంఖ్యలో హాజరైన భక్తుల నడుమ అంగరంగ వైభోవంగా కల్యాణమహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ప్రత్యేక పూజ,కళ్యాణం, హారతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. హిందూ ధర్మంలో జరిగే పెళ్ళి, కన్యధానం, దాంపత్యం యొక్క గొప్పతనం వల్లే ప్రచాత్య దేశాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఆదర్శ దంపతులైన శివపార్వతులు దాంపత్యం జీవనం సాగించే అందరికి ఆదర్శం అన్నారు. మహాశివుడు పార్వతి దేవిని గౌరవించి అర్ధ శరీరభాగాన్ని ఇచ్చి అర్ధనారీశ్వరుడిగా మారి సమస్త మానవాళికి స్త్రీగా భార్యను ఎలా గౌరవించలో గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. సనాతన ధర్మ రక్షణకు కంకణ బద్దులై హిందూ జాతిని జాగృతం చేయడంలో ఇందూర్ భక్త బృందం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. అనంతరం భక్తులకు నిర్వహించిన మహా అన్నదానంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, చెన్న గంగరత్నం, పార్శి రాజు, ఎంసాని రవి, లఖిశెట్టి శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 28 న టీఎన్జీవో స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం



**మెదక్ (ప్రజాజ్యోతి ):** 28న టీఎన్జీవో స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మరియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఉదయం 11 :00 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రత్యేక అతిధులుగా పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత రెడ్డి శాసన మండలి సభ్యులు సేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో పాటు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ హుసేని రాష్ట్ర మాజీ అధ్యక్షులు దేవి ప్రసాద్ లు హాజరవుతారని జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వ్యక్తి దారుణ హత్య

- పల్వనూరు గ్రామ శివారులో ఘటన

అక్రమమోజులో భర్తని కడతేర్చిన భార్య



**నర్సాపూర్,హత్నూర(ప్రజాజ్యోతి)** అక్రమ సం బంధంతో కట్టుకున్న వాడిని కడతేర్చిన కసాయి భార్య.హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ కు కామారెడ్డి జిల్లా బిక్నూరు మండలం మల్లుపల్లికి చెందిన మాలే నారాయణ(42)గత మూడు సంవత్సరాల క్రితం ఉపాధి పనుల నిమిత్తం భార్య పిల్లలతో వలస వచ్చి నివాసం ఉన్నాడు.గ్రామ శివారులోనిలో పరిశ్రమలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్నాడు.కాగా గత శుక్రవారం మద్యం తెచ్చుకోవడానికి బోర పట్లకి వెళ్లి నా భర్త ఇంటికి తిరిగి రాలేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది లక్ష్మి.సోమవారం ఉదయం పల్వనూరు గ్రామ శివారులో ద్విచక్ర వాహనంతో సహా మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.మృతుడి భార్య లక్ష్మి అక్రమ సంబంధం కలిగి కొంత మందితో పథకం ప్రకారం హత్య చేయించిందని మృతుడి బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎలక్ట్రిసిటీ యూనియన్ డైరీ ఆవిష్కరణ



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొండపాక సెక్షన్ ఆఫీస్ లో ఏఈ సత్యం, సబ్ ఇంజనీర్ ప్రసాద్ లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు యూనియన్ డైరీ, క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ రమేష్, సెక్షన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి , సెక్షన్ కోశాధికారి పర్శ రాములు, సెక్షన్ నాయకులు ఏ ఎల్ ఏం మల్లేశం, జే ఎల్ ఏం శ్రీనివాస్, బాలరాజు, మల్లేశం, సాయిబాబు, పాషా, సారయ్య మీటర్ రీడర్స్ చారి కనకరాజు, రాజు, నరేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య వికాసాలకు క్రీడలు నిలయాలు,, చదువుతోపాటు క్రీడలు అత్యవసరం,








ఈ తరం ప్రపంచ క్రీడాజగత్తు లో నక్షత్రాలుగా వెలగాలి,,,, స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశ యువజనులకు ఎన్వైకే అద్భుత సేవలు,,,,

యువ నాయకత్వానికి మార్గదర్శకం నెహ్రూ యువ కేంద్రం,,, ముగిసిన యువజన వాలీబాల్ ఫుట్బాల్ రన్నింగ్ బాలికల కబడ్డీ పోటీలు,,

**రామాయంపేట జనవరి 27 ప్రజా జ్యోతి ,,** క్రీడలు చైతన్యానికి మానసిక వికాసానికి నిలయాలని ఆటలు ఆడడంతో ఆరోగ్యం ఆయుష్ పెరుగుతాయని రామాయంపేట జూనియర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ హిమా జ్యోతిఅన్నారు కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ మేరా యువ భారత్ కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలో నెహ్రూ యువ కేంద్రం కేంద్ర యువజన సర్వీసుల క్రీడల శాఖ ఏర్పాటుచేసిన యువజ్యోతి ఆధ్వర్యంలో ప్రారంభమైన వాలీబాల్ బాలికల కబడ్డీ టర్నింగ్ పోటీలను ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కాలంలో బాలబాలికలను పాఠశాలలో బందీలుగా చేయకుండా ప్రతిరోజు మైదానానికి తీసుకువచ్చి వారికి నచ్చిన క్రీడలను నేర్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె ఉద్ఘాటించారు భారతదేశ పథకాల జాబితాలో అట్టడుగున కొనసాగుతుందనడం ప్రపంచంలోనే అత్యధిక యువజనులు గల భారతదేశంలో క్రీడలకు చైతన్యం లేకపోవడం విచారకరమన్నారు అందుకే ఏదో విధంగా బాల బాలికల నుంచి యువకుల వరకు క్రీడలను ప్రోత్సహించాలని ఆమె కోరారు స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన అనంతరం ఏర్పాటు అయిన నెవరు యువకే కేంద్రం యువతను మార్గాలు పట్టకుండా అనేక చైతన్య కార్యక్రమాలను సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రోత్సహించింది అన్నారు తాను 44 సంవత్సరాలుగా నెహ్రూ యువక కేంద్ర అధ్వాన్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ సంస్థ ద్వారా యువనాయక శిబిరాలు క్రీడా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతంలో అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రిపోర్టర్ వెంకట్ యువజ్యోతి సభ్యులు వాలీబాల్ క్రీడాకారులు మరియు ఎంపర్స్ కుమార్ నాయక్ గోపి నాయక్ యాదగిరి నాయక్ ప్రభాకర్ నాయక్ సాయి కృష్ణ వాలీబాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# నర్సాపూర్ అభివృద్ధికి కృషి చేస్తాం







-

ముస్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సభలో

- ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్యే సునీత రెడ్డి

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** నర్సాపూర్ నియోజకవర్గానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు,స్థానిక ఎమ్మెల్యే సునీతలక్ష్మ రెడ్డి పేర్కొన్నారు.నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం జనవరి 26న పూర్తయిన నేపథ్యంలో సోమవారం పట్టణ పరిధిలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ పాల కవర్గం వీడ్కోలు సభ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరయ్యారు.సభను ఉద్దేశించి రఘునందన్ రావు ప్రసంగిస్తూ పదవులు శాశ్వతం కాదని ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.రోడ్లపై రోజుకు ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయని దీనికి కారణం రోడ్లు చిన్నగా ఉండి మూలమలుపులుగా,రోడ్డు విభాగిని లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి జాతీయ రహదారి (765డి)ని నాలుగు లైన్ల రహదారిగా తీర్చిదిద్దుతాం. నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి ఉన్న అంబులెన్సులకు మినహాయింపుగా మరిన్ని అంబులెన్లను తీసుకువస్తాం.అమృత్ టు పథకం కింద ?250 కోట్ల నిధులు మంజూరుకోరి,నర్సాపూర్ అభివృద్ధికి 12 కోట్లు నిధులను కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..పాలకవర్గ పదవీకాలం ముగియడంతో మునిసిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్,వైస్ చైర్మన్ నయీమ్ ఉద్దీన్,కౌన్సిలర్లను ఎంపి రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ పంచాయతీ నుండి మున్సిపల్ గా తీర్చిదిద్దుకున్నాం.మున్సిపాలిటీ అధికారులుగా పదవి బాధ్యతలు చేపట్టి కష్టకాలంలో తోడుగా ఉండి ప్రజల సమస్యలను తీర్చేందుకు నిరంతరం కృషి చేసిన మున్సిపాలిటీ సిబ్బందిని అభిన ందించారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీర్లపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ




**జగదేవపూర్: జనవరి27(ప్రజాజ్యోతి) :** జగదేవపూర్ మండలం పరిధిలోని పీర్లపల్లి గ్రామం లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిలుగా ఎమ్ జే ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రామస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30సంవత్సరాల నుండి అలుపెరుగనిపోరాటం చేసింది అన్నారు. శ్రీ మంద కృష్ణ మాదిగ గారు ఎమ్మార్పీఎస్ ను స్థాపించిన నుండి మాదిగలకు మాత్రమే కాదు సబ్బండ వర్గాల కోసం పని చేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారానే అందిన ఫలాలు నేడు అన్ని కులాలు పొందుతున్నాయని తెలిపారు. సబ్బండ వర్గాల ప్రజా ప్రయోజనాల కోసం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన సంఘము అని గుర్తు చేశారు.ఆరోగ్య శ్రీ పథకం రావడం మంద కృష్ణ మాదిగ కృషి అని అన్నారు. ఎ బి సి డి వర్గీకరణ అమలు జరిగితే మాదిగలతో మాదిగ ఉపకులలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం వర్గీకరణ అవసరమని తెలిపారు. అనంతరం పీర్లపల్లి గ్రామంలో గల చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్బి నర్సింలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మచ్చ గణేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ, కరుణాకర్, కార్యదర్శులు మల్లేశం, కోశాధికారి బాబు, ప్రచారం కార్యదర్శి పైసా స్వామి, గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక కనకయ్య, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కుమార్, గ్రామ నాయకులు సాయిలు, కిషన్,నర్సింలు, కనకయ్య, గ్రామ పెద్దమనుషు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన గోలి మమత సంతోష్



**తోగుట జనవరి27 (ప్రజా జ్యోతి ):** నవ వధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన నవవధువు శివాని వివాహానికి పుస్తే మట్టలు చీర సారే అందజేసిన గోలి మమత సంతోష్ దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, నా వంతుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు, బ్రెక్కల కిష్టవ్వ కీర్తిశేషులు రాములు కుమార్తె శివాని వివాహానికి పుస్తే మట్టెలు అందజేయడం జరిగిందని వారి వైవాహిక జీవితం సంతోషంగా ఉండాలని ముక్కోటి దేవతలను ప్రార్థించడం జరిగిందని అన్నారు.

# ఝరాసంగం టూ ఎర్రవల్లి కెసిఆర్ ను కలిసేందుకు అభిమానుల పాదయాత్ర






**జహీరాబాద్, జనవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని మెదపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ తన బృందం తో కలిసి కెసిఆర్ ని కలవడానికి మండల కేంద్రమైన ఝరాసంగం నుండి ప్రారంభించారు. సోమవారం సంధర్భంగా ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణా జాతి పిత తెలంగాణా రాష్ట్ర మొదటి ముఖ్య మంత్రి కెసిఆర్ మరియు మాజీ మంత్రి సిద్ధిపేట హరీష్ రావు పేర్ల మీద శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, అర్చన చేయించి స్వామి వారి ప్రసాదం మరియు ఆశీస్సులతో ఎర్రవల్లి లోని ఫామ్ హౌస్ వరకు సుమారు 140 కిలోమీటర్లు వరకు పాదయాత్రగా వెళ్తున్న పరమేశ్వర్ వారి బృందం యొక్క పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ,చైర్మన్ గార్లు మాట్లాడుతూ తెలంగాణా జాతి పిత మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ గారి పై ఉన్న అభిమానం తో పరమేశ్వర్ వారి బృందం కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఝరాసంగం నుండి ఎర్రవల్లి వరకు పాదయాత్రగా వెళ్లి కెసిఆర్ ని కాలువ నున్నారు అని అన్నారు. పాదయాత్రగా వెళ్తున్న వారికీ ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా ఎర్రవల్లి వెళ్తున్న విషయం మాజీ మంత్రి హరీష్ రావు కి చెప్పి ఎర్రవల్లిలో అన్ని విధాలా సహాయం కొరకు చెప్పటం జరిగింది అని అన్నారు. కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మళ్ళీ తెలంగాణాలో కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని తెలంగాణా రాష్ట్ర ప్రజల ముఖంలో మళ్ళీ సంతోషాలు రావాలని, రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పధంలో నడువాలని ఆ కేతకి స్వామి వారిని కొరోకొన్నాము అని అన్నారు. ఈ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా,.ప్రభు పటేల్, బస్వరజ్, శశి కిషన్, నాగన్న, చంద్రప్ప, విలాస్, వెంకట్ రెడ్డి, సంగన్నా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి
### - జోన్ వ్యాప్తంగా 17 వినతులు




**శేరిలింగంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి అధికారులు నిర్వహించారు.ఇక్కడి జోనల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ ,ఎలక్ట్రికల్,యూబీడీ, వెటర్నరీ,సానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ప్రజావాణిలో అందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.జోనల్ కార్యాలయంలో పలు సమస్యలపై ప్రజల నుంచి 7 వినతులు రాగా…జోన్ వ్యాప్తంగా పలు విభాగాలకు సంబంధించి మొత్తం 17 వినతులు అందాయి.అందులో కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు.ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ… ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజావాణి అత్యంత కీలకమైన వేదికన్నారు.ప్రజావాణి సందర్భంగా వారి నుంచి వచ్చే వినతులు,ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాటి పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేసారు.ప్రతి వినతిని విధిగా సర్కిళ్లలో రికార్డులలో నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో పరిష్కరించి ప్రజలకు సమాచారం అందించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు. ప్రతి సోమవారం సర్కిళ్లలో డీసీ సహా ఆయా విభాగాల అధికారులు విధిగా ప్రజావాణిలో అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, ఈఈ మల్లిఖార్జున్, డీడీ శ్రీనివాస్,విల్సన్, సిటీ ప్లానర్ శ్యామ్,ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 27( ప్రజా జ్యోతి)** విద్యార్థులు చదువులో రాణిస్తూనే మరోవైపు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలని,ఆ దిశగా శ్రీ చైతన్య పాఠశాల సంస్థలు కృషి చేస్తున్నాయని శ్రీ చైతన్య విద్యాసంస్థల దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం సతీష్ అన్నారు. హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు ప్రభంజనంలా దూసుకుపోతూ మరో అడుగు ముందుకేసారు.నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్( క్యాట్ ) లో తమ ప్రతిభకు పదును పెట్టి విజేతలుగా విజయతీరాలకు చేరుకుంటున్నారు.శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎన్నో పోటీ పరీక్షలను నిర్వహిస్తూ వారి ప్రతిభను లోకానికి చాటి చెబుతుంది.ఇటీవల నిర్వహించిన క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పోటీ పరీక్షల్లో మొత్తం 215 మంది విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు.వారిలో 9 మంది విద్యార్థులు నగదు అవార్డును గెలుచుకోగా 39 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు, మరో 42 మంది విద్యార్థులు ప్రతిభా ధృవపత్రాలను గెలుచుకొని విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి శ్రీ చైతన్య విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల కృషి ఫలితంగానే తమ విద్యార్థులు పోటీ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించారన్నారు. అందులో భాగంగానే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసి ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వెంకట్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ జె.కిరణ్మయి, కోఆర్డినేటర్ రవికుమార్,డీన్ ఉమాకాంత్,ఇన్చార్జి రాజశేఖర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవర్ హొటల్ ప్రారంభం



### సూచి శుభ్రత పాటిస్తూ వంటకాలలో నాణ్యతను పాటిస్తాం.... హొటల్ నిర్వాహకులు రోహిత్

**కూకట్ పల్లి, జనవరి 27 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధి జేఎన్టీయూ నుండి ప్రగతి నగర్ వెళ్లే దారిలో సోమవారం సేవర్ హొటల్ ను నిర్వాహకులు రోహిత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకుంటూ మరొకరికి ఉద్యోగ అవకాశము కల్పించే విధంగా ఎదగాలని అన్నారు. ఈ ఫుడ్ సెంటర్ లో సూచి, శుభ్రత పాటించి ప్రజల మన్ననలు పొందుతామని అన్నారు.

# డ్రైనేజి సమస్య ను పరిష్కారించాలి : గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లోనీ మక్త గ్రామం లో గత కొంత కాలంగా డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతుందనీ, ఈ సమస్య ను త్వరగా పరిష్కరించాలని మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.సోమవారం రోజు బిజెపి నాయకులతో కల్సి సమస్య ఉన్న ప్రాంతం లో పర్యటించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఈ విషయం పలు మార్లు అధికారులు,పాలకుల దృష్టి కి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనీ, డ్రైనేజీ పొంగడం వల్ల మురికి కంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. మురికి నీటి ప్రవాహం తో .దోమలు,ఈగలు వ్యాప్తి చెంది రోగాలకు కారణాలు అవుతున్నాయనీ, డ్రైనేజీ నీరు పొంగడం అధికారులకు గాని,పాలకులకు గాని కన్పించడం లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకులు పట్టించుకోని సమస్య పరిష్కారం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. లేదంటే ఆందోళన చేయాల్సి వస్తుందనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బిజెపి మియాపూర్ డివిజన్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గంగారం మల్లేష్, కోంచ శివరాజ్ ముదిరాజ్, జాజేరావ్ శ్రీను, జే. రాము, హరి తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్21 ప్రధాన కార్యాలయములో లిఫ్టును ప్రారంభించిన పిఏసి ఛైర్మన్ గాంధీ




**శేరిలింగంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో రూ. 29.80 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టిన కార్యాలయం మరమత్తులు,లిఫ్ట్ ను డీసీ మోహన్ రెడ్డి,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ…ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగినది అని,ఆఫీస్ పని కోసం వచ్చే మహిళలకు ,సీనియర్ సిటిజన్ వాళ్ళ సౌకర్యార్థం లిఫ్ట్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని,వారి సౌకర్యార్థం కోసం లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని,సకల సౌకర్యాలతో అన్ని హంగులతో లిఫ్ట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా సోమవారం లిఫ్ట్ ను ప్రారంభించుకోవడం జరిగినది అని, మహిళలకు, సీనియర్ సిటీజన్స్ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, సీనియర్ సిటీజన్స్ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు.లిఫ్ట్ సౌకర్యార్థం వలన మెట్లు ఎక్కకుండా సులువుగా ఉంటుంది అని,లిఫ్ట్ నిర్మాణం పనులు పూర్తి చేసుకోని ప్రజలకు అందుబాటులో కి తీసుకువచ్చామని,లిఫ్ట్ ను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు.ఏ చిన్న సనస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఆఫీస్ మరమ్మత్తులు పూర్తి చేసి ప్రజాలకు అందుబాటులో కి తీసుకువచ్చామని, కార్యలయంలో పనుల కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల వసతులతో పాటు చక్కటి వాతావరణం కల్పించడం జరిగినది అని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ కెవిఎస్ రాజు, డిఈ శ్రీ దేవి,డిఈ దుర్గాప్రసాద్,ఏఈ ప్రశాంత్, ఏఈ ప్రతాప్, ఏఈ ప్రశాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్,రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జనార్దన్ రెడ్డి, అక్బర్ ఖాన్,భవాని,అనిల్,నరేందర్ బల్లా, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి,యశ్వంత్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్యనగర్ పార్కును పుణరుద్ధరించండి


### మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్






**శేరిలింగంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**అంజయ్యనగర్, గచ్చిబౌళి, స. నెం.134,145,136 ప్రభుత్వ భూమిలో ఏపీహెచ్ బి లేఅవుట్ లో గల 1 ఎకరా 20 గుంటల పార్కు స్థలాన్ని కబ్జానుండి కాపాడాలని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్ జోనల్ కమీషనర్ కు లేఖ ఇవ్వడం జరిగింది.సోమవారం ప్రజావాణిలో ఆయన జోనల్ కమీషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో తాను ఎమ్మెల్యేగా ఉన్న 2014 లో ప్రభుత్వ నిధులతో పార్కును సూచించే బోర్డుతో పాటు అభివృద్ధి కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. తదనంతరం పార్కును సూచించే అభివృద్ధి పనులను తొలగించి, పార్కు బోర్డును కూడా తొలగించి, దొంగ పట్టాలు, అధికారులతో కలిసి అవినీతికి పాల్పడి అనుమతులు తీసుకొని అక్రమ మార్గాన పార్కును అన్యాక్రాంతం చేస్తున్నారని తన ఫిర్యాదు లేఖలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ అన్నారు.పై పార్కు కబ్జాపై చర్యలు తీసుకొని పార్కును వెంటనే కాపాడాలని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డిని బిక్షపతియాదవ్ కోరారు.

# వికారాబాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



### - దయాలసిస్ వ్యక్తిఅంజయ్యకు అండగా యువశక్తి ఫౌండేషన్
### - మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన శివకుమార్

**పరిగి, జనవరి 27 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చెందిన దయాలసిస్ వ్యక్తి అంజలయ్య పాల మూరు జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే బ్లడ్ ఎక్కించాలి అనడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాం కు లలో దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు. మానవత్వంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ నరేష్ కుమార్ తో రక్తదానం చేసి అంజిలయ్య ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది. కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం .కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ శివకుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు దయాలసిస్తో బాధపడుతున్న అంజయ్యకు ప్రతిసారి యువశక్తి ఫౌండేషన్ బ్లడ్ ఏర్పాటు చేస్తామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, నరేష్, నరేష్ కుమార్, శివ, సాయి, మోహన్ కుమార్, ప్రకాష్ పాల్గొన్నారు.

# సిపిస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరిచాలి

### మండల తశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన పి ఆర్ టి యు కుల్కచర్ల మండల శాఖ

**కుల్కచర్ల మండలం జనవరి 27 ప్రజా జ్యోతి :** 2004 నుండి అమలు అవుతున్న సిపిఎస్ ను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కాకుండా ఓ పి ఎస్ ను అమలుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని పి ఆర్ టి యు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మండల తహసిల్దార్ గారికి మధ్యాహ్న భోజన విరామ సమయంలో కులక చర్ల మండల శాఖ తరపున మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు నర్సిములు గౌడ్ ప్రధాన కార్యదర్శి బస్వరాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెంటయ్య జైపాల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ తావూరియా నాయక్ వీరేశం శ్రీశైలం మరియు జిల్లా బాధ్యులు సుధీర్ అపర్ణ శేఖర్ తిరుపతిరెడ్డి మండల బాధ్యులు కృష్ణయ్య ప్రకాష్ సంతోష్ వీరేశం పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లా వాసి కి ఉత్తమ అవార్డు



**మోమిన్ పెట్ జనవరి27 ప్రజా జ్యోతి ) :** జిల్లా వాసి కి హైదరాబాద్ అవార్డులు వరించాయి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికారులకు ఉత్తమ అవార్డులు అందించడం ఆనవాయితీ ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా సర్వే అధికారి వి శ్రీరామ్ గారు చేతుల మీదుగా బెస్ట్ సర్వేయర్ అవార్డ్ అరిగే సుధాకర్ అందుకున్నారు ఇంతకుముందు వికారాబాద్ జిల్లాలో కూడా అనేక అవార్డులు తీసుకొని ఉద్యోగరీత్యా బదిలీపై హైదరాబాద్ కు వెళ్లి సర్వే బాధ్యతలు వహిస్తున్నారు అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ తురిశెట్టి చేతుల మీదుగా ప్రశాంత పత్రాలు అందజేశారన్నారు

# ఫిబ్రవరి 3న వసంత పంచమి

### సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము

**పరిగి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి, రేవతీ నక్షత్ర యుక్త మీన లగ్నము అనగా తేది: 03-02-2025 సోమవారం ఉదయం 9:00 గ.లకు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమమునిర్వహించ బడునని ప్రధానాచార్యులు కె.మల్లేష్ తెలియజేశారు. తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ చిన్నారులకు అక్షరాబ్యాసం చేయించి వారి ఉజ్వల భవిష్యత్తుకుతోడ్పడవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు. మాఘశుద్ధ పంచ˘మిని వసంతపంచమిగావ్యవహరిస్తాము ఈ రోజు విద్యాధి దేవతమైన శ్రీ సరస్వతీ మాత జన్మించిన రోజు ఈ విశిష్ట పర్వది నమున అక్షరాభ్యాసము చేయించుకున్నా చిన్నారుల్లో గ్రహణశక్తి, జ్ఞాపక శక్తి, ధారణాశక్తి, మేధాశక్తి పెంపొంది చక్కటి విద్యావ ంతులు కాగలరని తెలిపారు. కార్యక్రమములో గణపతి పూజ, సంకల్పము, అగ్ని ప్రతిష్టాపన, శ్రీ సరస్వతీ మంత్ర ప్రయుక్త ఏకాదశ శ్రీ గాయత్రి యజ్ఞము, పూర్ణాహుతి, శ్రీ సరస్వతీ అష్టోత్తరము, అక్షరాభ్యాసము, ప్రవచనం, శాంతి మంత్రం, ప్రసాద వితరణ చేయబడునని తెలిపారు. విశేషముగా బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమ అలాగే అమ్మ వారి ఫోటో చిన్నారులకు అందజేయడం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ చివరి తేది:01-02-2025 లోగా చేయించుకోగలరు అని ప్రధానాచార్యులు కె. మల్లేష్ తెలియజేశారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం




**యాలాల్ జనవరి 27 ప్రజా జ్యోతి :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గిరి సూచించారు. సోమవారం మండల పరిధిలోని హైదరాబాదు లోడ్ మార్గంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 33వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ క్రైమ్, హెల్మెట్ ప్రాముఖ్యత, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రగ్స్ పై అవగాహన కల్పించిన సీఐ నగేష్ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ… సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గంజాయిపై ఉక్కుపాదం%ొ %గంజాయి సేవనం అన్ని ప్రాంతాల్లో పెరిగిందని ఎస్సై తెలిపారు. డ్రగ్స్, గంజాయి మహమ్మారి బారినపడి యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరదాగా మొదలెట్టిన ఈ వ్యసనాలు ప్రాణాంతకంగా మారుతాయని తెలిపారు. మాదకద్రవ్యాలను వాడుతున్నట్టుగా గుర్తిస్తే సంబంధిత విద్యాసంస్థ నుంచి విద్యార్థిని టెర్మినెట్ చేయిస్తామని ఎస్సై హెచ్చరించారు. గంజాయిపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటాని ఎస్సై హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు జరిమానాలతో పాటు చర్యలు తప్పవన్నారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణించరాదని, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదని సూచించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారితో పాటు ఇతరులు ప్రమాదాలకు గురవుతారని వివరించారు. ముఖ్యంగా పెద్దలు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వొద్దన్నారు. వాహనాలకు నంబర్లు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు, వాహనదారులు కూడళ్ల వద్ద రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి సూచికలు లేకుండా అకస్మాత్తుగా వాహనాలను ఇతర రూట్లోకి మళ్లించడం.. రోడ్డు పక్కన నిలపడం ప్రమాదాలకు కారణమన్నారు. కొత్త ట్రాఫిక్ చట్టాలు చాలా కఠినంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అనంతరం ప్రదర్శించిన కళాబృందం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరించాలి

## – నల్ల బ్యాడ్జీలతో నిరసన, డిప్యూటీ తహసిల్దార్ కు వినతి

**హుజురాబాద్, జనవరి 27, ప్రజా జ్యోతి :** హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించాలంటూ టి యు డబ్ల్యూ జే (ఐ.జె.యూ) హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి డిప్యూటీ తాహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో -కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణలు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తూ గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పొందినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని అనుకున్నప్పటికీ తమకు నిరాశే ఎదురైంద న్నారు. ప్రజా పాలనాన్ని అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. నివేషణ స్థలాలు విషయంలో ఇప్పటికే ఇద్దరు జర్నలిస్టులు మనో వేదనతో చనిపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు కేటాయించిన స్థలాల్లోనే ఇందిరమ్మ గృహ పథకం కింద పూర్తిస్థాయిలో ఇళ్ళు కట్టించాలని విజ్ఞప్తి చేశారు. మా ఇళ్ల సమస్యల ను పరిష్కరించే వరకు దశలవారీగా ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రజా ప్రతినిధులు, మంత్రులు, అధికారులు తమ గృహాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్ ,జిల్లా నాయకులు చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, టేకుల సాగర్, బొడ్డు శ్రీనివాస్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు మామిడి రవీందర్, తిరునగరి ఆంజనేయస్వామి, అల్లి నరేందర్, సురు కంటి తిరుపతిరెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కేంద్రమంత్రి కట్టర్ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన కోతి రాంపూర్ ప్రజలు..

### బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రులు కట్టర్,బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం..

**కరీంనగర్ బ్యూరో, జనవరి 27, (ప్రజాజ్యోతి) :** కోతి రాంపూర్ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ హామీ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతూ, వేధిస్తున్న డంపింగ్ యార్డ్ కు సమస్యకు పరిష్కారం లభించేలా కృషి చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి, ఎంత ఖర్చయినా కేంద్రమే భరిస్తుందని ఇటీవల కరీంనగర్ బహిరంగ సభ వేదికగా హామీ ఇచ్చిన కేంద్రమంత్రి కట్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం రోజున కోతి రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో స్థానికగాంధీ విగ్రహం వద్ద సంబరాలు చేపట్టి, కేంద్ర మంత్రులు కట్టర్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు కళ్లెం వాసుదేవ రెడ్డి, మాసం గణేష్ లు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా డంపింగ్ యార్డ్ వల్ల కోతి రాంపూర్ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని , ముఖ్యంగా అనారోగ్యాల బారిన పాడిన ప్రజలు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ తో కోతి రాంపూర్ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని, ఈ సమస్యపై అనేకసార్లు పోరాటాలు, విజ్ఞప్తులు చేసిన ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన బహిరంగ సభ వేదికగా కేంద్రమంత్రి కట్టర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రకటన చేసిన నేపథ్యంలో కోతి రాంపూర్ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ డంపింగ్ యార్డ్ సమస్యను కేంద్రమంత్రి కట్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేసినందుకు కోతి రాంపూర్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, సౌత్ జోన్ కన్వీనర్ గాయత్రి, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ శివానందం, మోహన్, కిరణ్, రమేష్ ,సాగర్ సాయిరాం ,లింగమూర్తి ,సందీప్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# డిపెండెంట్ జాబు ఇవ్వకుంటే ప్రాణ త్యాగమే

### ఫిబ్రవరి 3నుంచి సింగరేణి వ్యాప్తంగా పాదయాత్ర

**గోదావరిఖని , జనవరి 27(ప్రజాజ్యోతి) :** సింగరేణిలో ఉద్యోగాలు ఇవ్వకుంటే తాము ప్రాణ త్యాగానికైనా వెనుకాడేది లేదని సింగరేణి డిపెండెంట్ మారు పేర్ల కార్మికుల పిల్లలు లక్క శ్రావణ్,జంగ సరోజన తేల్చి చెప్పారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మారుపేర్ల సాకుతో తమకు సింగరేణి యాజమాన్యం తమ తండ్రుల ఉద్యోగం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.2018 నుంచి తాము అన్ని విధాలుగా వేధింపులకు గురవుతున్నామని,విజిలెన్స్ పేరుతో అధికారులు తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.ఈ విషయంపై అధికారులకు ప్రజాప్రతినిధులకు,సింగరేణి కార్మిక సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశామని, ఎన్నికలకు ముందు ఆయా కార్మిక సంఘాలు మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ, అందుకనుగుణంగా పనిచేయడం లేదని ఆక్షేపించారు.2018 నుంచి 8 ఏళ్లుగా ఉద్యోగాలు రాక తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సింగరేణి ఉద్యోగం తప్పా తమకు మరే ఇతర ప్రత్యామ్నాయం లేదని తెలిపారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం గాని,ప్రజా ప్రతినిధులు గాని,ట్రేడ్ యూనియన్ నాయకులు గాని స్పందించి తమకు సింగరేణిలో ఉద్యోగాలు ఇవ్వాలని,లేని పక్షంలో ఫిబ్రవరి 2 నుంచి సింగరేణి వ్యాప్తంగా గోలేటి నుంచి శ్రీరాంపూర్ మీదుగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ తోపాటు అన్ని ఏరియాలలో పాదయాత్ర చేపడతామని,హైదరాబాద్ ఆఫీస్ ఎదుట ఆందోళన చేపడతామని అవసరమైతే తాము ఆత్మార్పణం చేసుకుంటామని హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో సింగరేణి ఇండిపెండెంట్ మారుపేర్ల కార్మికుల పిల్లలు జంగ రమేష్,శ్రీనివాస్,వెంకటేష్,రాజు,సందీప్,సుధాకర్,సంతోష్ కుమార్,ప్రకాష్ పాల్గొన్నారు.




# పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం





### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి (జనవరి 27)ప్రజా జ్యోతి :**ధర్మపురి మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి,పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు జక్కు పద్మ రవీందర్,సంఘనబట్ల సంతోషి దినేష్,వేముల నాగలక్ష్మి రాజేష్,గరిగే అరుణ రమేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం రోజున పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి బట్టలు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి,పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాల సంతోషంగా ఉందని, పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని,ధర్మపురి మున్సిపాలిటీలో ఇటీవల సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి టీ యూ యఫ్ ఐ డి సి గ్రాంట్ కింద 15 కోట్ల రూపాయలను మంజూరు చేసి వాటికి శంకుస్థాపనలు చెసుకోవడం జరిగిందని,వీలైనంత త్వరగా అట్టి పనులను పూర్తి చేయాలనీ అధికారులను కూడా ఆదేశించడం జరిగిందని,వచ్చే వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని,గత ప్రభుత్వ పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల ధర్మపురి తలపున గోదావరి ఉన్న ఇక్కడి ప్రాంత ప్రజలు త్రాగు నీటి విషయంలో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ,యస్ డి యఫ్ గ్రాంట్ కింద 10 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే అందులో 6 కోట్ల రూపాయలను కేవలం బోర్ వెల్స్ కే కేటాయించడం జరిగింది.సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి సంబంధించి మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అదే విధంగా ధర్మపురి మున్సిపల్ పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేసిన కండ్లపల్లి వాసులు

**జగిత్యాల , జనవరి27, (ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్టీ కుల ప్రజలు 90 కుటుంబాలు గ్రామంలో నివసిస్తున్నాయని ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఇండ్ల పథకం గ్రామానికి మంజూరు కాలేదని ప్రభుత్వం ద్వారా కండ్లపల్లి ఎస్టీ కాలనీకి 90 ఇండ్ల స్థలాలు మంజూరు ఇప్పించగలరని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.జిల్లా కలెక్టర్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే.
వెంట మాజీ సర్పంచ్ రవి, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# చొప్పదండి లోని ప్రవేటు ఉపాధ్యాయులను,అధ్యాపకులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య



**చొప్పదండి ,జనవరి 27 ( ప్రజాజ్యోతి):** చొప్పదండిలోని ప్రైవేట్ పాఠశాల ల ఉపాధ్యాయుల్ని, అధ్యాపకుల్ని ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య కలిసి తనను బలపరచాలని అభ్యర్థించారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మీలో ఒక్కడిని, ప్రైవేటు ఉపాధ్యాయ ,అధ్యాపక సమస్యలపై మీ వెంట ఉండి మీ సమస్యను పరిష్కారం చేయగల శక్తి నాకు ఉందని అన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా మీవెంటే ఉంటానని, 19 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా, అధ్యాపకుని గా పనిచేశానని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మీలో ఒకడిని గెలిపించుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో లిటిల్ ఐలాండ్ పాఠశాల చైర్మన్ కడారి రవికుమార్, శివకుమార్, జీవన్ సింగ్, జి.భాగ్య, శైలజ,శ్యామల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ఆకాష్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక భరోసా



**చొప్పదండి ,జనవరి 27 (ప్రజా జ్యోతి):** గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించారు. సోమవారం చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి ఆధ్వర్యంలో 130 కుటుంబాలకు 1000 రూపాయల చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,సురేష్,రాకేష్, ఎం సి ఓ అనుమల్ల రాజశేఖర్, దూసకైలాసపతి, ఎలిగేటి వెంకటేశం,సిరిపురం ఆంజనేయులు, వల్లాల సాయి కృష్ణ, ఇప్పనపల్లి రాజేశం, అనుమల్ల రమణ, సిరిపురం లిం గమూర్తి, కళ్యాణం శ్రీనివాస్ వల్లాల వినయ్ కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ కవాతు కి జ్యోతి హైస్కూల్ స్కాట్స్ అండ్ గైడ్స్




**జగిత్యాల, జనవరి27, (ప్రజాజ్యోతి) :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన స్కాట్స్ అండ్ గైడ్స్ జనవరి 26 న జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కవాతు కి జ్యోతి హైస్కూల్ విద్యార్థులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కవాతు లో పాల్గొన్న 11 స్కాట్స్ మరియు 12 గైడ్స్ నీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మరియు అడిషనల్ ఎస్పీ భీమరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ కొలగాని మధు సుధన్ , జిల్లా భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యల హరి చరణ్ రావు, జాయింట్ సెక్రెటరీ జమున, డి ఓసి వెంకటేశ్వర్లు డి టి సి నాగరాజు , ట్రెజరర్ నర్సయ్య , హెడ్ క్వార్టర్స్ కమిషనర్ వినోద్ గౌడ్ , స్కాట్ మాస్టర్ మైదం భూమరెడ్డి పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుంది

### జిల్లా నాయకులు షికారి రామకృష్ణ, దోమటి అంజు గౌడ్,అడ్లగట్ట గంగాధర్




తేది: 27-01-2025
పత్రికా ప్రకటన

**కొడిమ్యాల,జనవరి 27,(ప్రజాజ్యోతి):**టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ యూనియన్ రద్దైందని జనవరి 26 న కొందరు వ్యక్తులు చేసిన పోస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు అడ్లగట్ట గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలో వాట్సాప్ గ్రూప్ లలో ప్రెస్ క్లబ్ యూనియన్ రద్దైనట్లు కొన్ని గ్రూప్ లలో చేసిన పోస్టు వైరల్ కావడంతో జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ,దోమటి అంజు గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు అడ్లగట్ట గంగాధర్ స్పందిస్తూ టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ యూనియన్ కానీ,యూనియన్ బాడీని కానీ రద్దు చేయలేదని,కొందరు వ్యక్తులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం ఉన్న టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుందని ఈ విషయాన్ని మండల అధికారులు,నాయకులు,ప్రజలు గమనించాలని తెలిపారు.

# ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ అంజయ్య.



**సుల్తానాబాద్, జనవరి 27(ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ముల్కల అంజయ్య కు ఏ ఎస్ ఐ గా పదోన్నతి లభించింది. సోమవారం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఏఎస్ఐ పదోన్నతి స్టార్ యూనిఫామ్ను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐగా పదోన్నతి పొందిన అంజయ్య మాట్లాడుతూ ఏఎస్ఐ రావడం ఆనందంగా ఉన్నదని అంతేకాకుండా మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో మరింత బాధ్యతతో శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని అంజయ్య పేర్కొన్నారు

# కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి




**జగిత్యాల, జనవరి 27, (ప్రజాజ్యోతి):** 2024 వ సంవత్సరం ఆగస్టు మాసంలో కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన సోమనాథన కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ఆర్థిక శాఖ ఈనెల 14న విడుదల చేసిన గెజిట్ ప్రకారం 1-4-2025 నుండి అమలు చేయబోతున్న (యుపిఎస్) ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున లంచ్ అవర్ లో జగిత్యాల అర్బన్ మరియు రూరల్ మండల తహసిల్దార్ ల్ కు ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో రాష్ట్ర ప్రభుత్వం చేరవద్దని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక ల కు ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా పీ ఆర్ టి యూ టిఎస్ జగిత్యాల్ అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యాదేవి పద్మా రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ విజయ్ రావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవియన్ రాజు చీటి భూపతి రావు దుబ్బయ్య శశికళ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు హరీష్ షఫీ రమేష్ ,శోభన్ బాబు, తిరుపతి, వేణుగోపాల్, ప్రభాకర్ ,రాజేష్ బాపురెడ్డి, సదానంద చారి, నాగార్జున, నరేష్, సుఖేష్, అబ్దుల్లా, బేగ్, సుమలత, అరుణ రాజేష్ పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి

### ఖమ్మం లోని 15వ డివిజన్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు.

పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులను ప్రారంభించిన మట్టా.

**సత్తుపల్లి జనవరి27 ప్రజా జ్యోతి.:** పట్టణంలోని జవహర్ నగర్ లో గత కొన్ని సంవత్సరాల నుంచి అవార్డు ప్రజలకు నీటి సదుపాయం లేకపోవడంతో, వాళ్లంతా సత్తుపల్లి కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ను ఆశ్రయించారు. సోమవారం వారికి నీటి సరఫరా అందించే విధంగా మిషన్ భగీరథ లోని అమృత్ 2.0పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్యను రానివ్వకుండా, వారు సంతోషంగా,అన్ని సౌకర్యాలతో ఉండే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ దిశలోనే



పనిచేస్తుందని, ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్నా ఖచ్చితంగా తీరుస్తామని అన్నారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా ఎన్టీఆర్ కాలువ ఉండటం తోటి ఎన్నో మూగజీవాలు, మనుషులు పడటంతో దగ్గరుండి సింగరేణి మట్టి తోటి కాలువ పూర్తిగా పూడ్చే విధంగా చర్యలు తీసుకొని దగ్గరుండి పనులు చేయించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,మట్టా చెన్నారావు, కమల్ పాషా,మానుకోట ప్రసాద్, గంధ్ర విజయసారధి రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వినుకొండ కృష్ణ,రఫీ, వంగరి రాకేష్,యూనిస్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సుబ్బారావు మృతికి మట్టా నివాళి.



**సత్తుపల్లి జనవరి27 ప్రజా జ్యోతి. :** పట్టణంలోని మసీద్ రోడ్డు కు చెందిన పోకూరి వెంకట సుబ్బారావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, వందనపు సత్యనారాయణ,మోరిసెట్టి సాంబశివరావు,సన్నీ తదితరులు ఉన్నారు.

# ఎస్సై గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారిని అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హొదాలలో భాధ్యతలు నిర్వహించి...ప్రస్తుతం కమాండ్ కంట్రోల్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ.. (ఎస్సై) సబ్ ఇన్స్‌పెక్టర్ గా పదోన్నతి పొంది మహబూబాబాద్ కు బదిలీ పై వెళ్తున్న జి.కృష్ణరావు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అభినందించారు.

# ప్రశ్నిస్తే దాడులా...ప్రభుత్వం పై బీఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ ఫైర్..



**దమ్మపేట, జనవరి27(ప్రజాజ్యోతి)** బీచంద్రుగొండ మండల పరిధిలోని బెండాలపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుతీరును ప్రశ్నించిన ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు మోహన్ రావు,కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడిచేయాడాన్ని దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలో రమేష్ మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజల తరపున ప్రశ్నించే హక్కు మన భారత రాజ్యాంగం ఈ దేశ పౌరులందరికి కల్పించిందని,అటువంటి రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం రోజునే తమ పార్టీ నేతలు గ్రామ సభలలో ప్రభుత్వ లోపాలను ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు భయపడి ఇలా భౌతిక దాడులకు తెగబడటం ప్రజాస్వామ్య ధిక్కరణ అని రమేష్ తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గం ఈ 13 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కక్ష్యాపూరిత రాజకీయా లకు నెలవుగా మారిందని రమేష్ విమర్శించారు.ఎన్నికల హామీల అ మలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ,వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు, నాయకుల పై అక్రమకేసులు బనా యించడంతో పాటు,భౌతిక దాడు లకు దిగుతుందని రమేష్ ఆరోపణలు గుప్పించారు.కాంగ్రెస్ ప్ర భుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడిన వెనక్కు తగ్గేదిలేదని ఎప్పు డూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీద దాడిచేస్తే ఉపేక్షించేది లేదని తీవ్రంగా ప్రతిఘటిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రమేష్ హెచ్చరించారు. బెండాలపాడు గ్రామసభలో బీఆర్ఎస్ నాయకుల పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని ఈ దిశలో రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లక్ష్య సాధన కోసం కష్టపడాలి.

## సంకల్పబలంతో లక్ష్యాన్ని సాధించవచ్చు.

## అవకాశాలను విజయాలుగా మార్చుకోవాలి.

## ప్రిన్సిపాల్ రామారావు.



కారేపల్లి, జనవరి 27, ప్రజా జ్యోతి: విద్యార్థులు ఉన్నత స్థానం పొందాలంటే ఎంచుకున్న లక్ష్యాన్ని సాధిస్తే భవిష్యత్తు మారిపోతుందని రాష్ట్ర ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు ఖమ్మం నయా బజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె ఎస్ రామారావు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని తెలుపుతూ ఇక్కడ ఇంటర్ చదివిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో పనిచేస్తున్నారన్నారు .విద్యార్థులు క్రమశిక్షణ కృషి పట్టుదల అలవర్చుకొని తమ ప్రతిభను విద్యపై దృష్టి సాధిస్తే ఉన్నత స్థానం పొందుతారన్నారు. జీవితంలో నలుగురు అనుకునే విధంగా పేరు సంపాదించుకోవాలని చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రవర్తన ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ ప్రాంత విద్యార్థుల ప్రయోజనాన్ని ఆశించి లక్షలాది రూపాయలు విలువ చేసే భూమిని దానంగా ఇవ్వడంతో పాటు దాతల సహకారంతో కళాశాల నిర్మాణం చేసుకుందన్నారు. ఇంటర్ విద్య విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. కళాశాల నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోరి పెద్దలు చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫిదా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దాతలు, ముఖ్య అతిధికి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ, ఎమ్. రవీంద్ర ప్రసాద్, మోరిశెట్టి శంకర్ నారాయణ, నేదునూరి నరేష్,సురేష్ బాబు, మంజుల దంపతులు, కొండపల్లి శేషు ప్రసాద్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాటూరు పేటలో ఘనంగా జరిగిన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



## ఏపీ టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి :** సోమవారం నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణకు విచ్చేసిన చింతమనేనికి భారీగా టిడిపి శ్రేణులు విచ్చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్, ఘనంగా ఏర్పాట్లు చేసిన మాటూరు పేట గ్రామ కమిటీ స్థానిక నాయకులు మాదల నరసింహా రావు, నెల్లూరు రవి, మాదల రామారావు, మాదల రాంబాబు, గడ్డం రమేష్, ముప్పసాని శివ, సిలివేరు బుచ్చిరామ్ తదితరులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి:** మాటూరు పేట గ్రామంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ వేడుకకు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్‌లి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్యలి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణులి పుతుబాక కృష్ణ ప్రసాద్‌లి కాంగ్రెస్ నాయకులు కృష్ణా పురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావులి మండల యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంగల సతీష్ బోల్లెద్దు రాజేంద్రలి తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.


# ఏసీబీ ట్రాప్ లో వార్డ్ ఆఫీసర్ నల్లంటి వినోద్.

## రేషన్ కార్డు-ఇందిరమ్మ ఇంటికి 2500 లంచం.



**సత్తుపల్లి జనవరి27 ప్రజా జ్యోతి.:** ఏసీబీ వలలో మున్సిపాలిటీ 23వ వార్డ్ ఆఫీసర్ నల్లంటి వినోద్ 2500 రూపాయల లంచం తీసుకుంటుండగా పట్టుబడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఏసిపి డిఎస్పి వై.రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఆఫీసర్ గా పని చేస్తున్న నల్లంటి వినోద్ అదే వార్డుకు చెందిన బాధితురాలు దగ్గర ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు మంజూరు చేస్తానని 3 వేల రూపాయల లంచం ఈనెల 24వ తారీఖున డిమాండ్ చేశాడు. అయితే ఆమె 2500 రూపాయలకు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. సోమవారం వార్డ్ ఆఫీసర్ కు ఫోన్ చేసి డబ్బులు ఎక్కడ ఇవ్వాలని వివరణ కోరగా వేంసూర్ రోడ్ లోని డిసిసిబి బ్యాంకు వద్ద భారత్ జ్యూస్ స్టాల్ దగ్గరికి రమ్మని చెప్పగా, ఆమె ఏసీబీ ని ఆశ్రయించింది. 2500 రూపాయలు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. విచారణ అనంతరం వరంగల్ కోర్టులో హాజరపరిస్తాము అన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు లంచాలకు పాల్పడితే 1064 లేదా ఏసీబీ డిఎస్పి సెల్ నెంబర్ 91543 88981 ను సంప్రదించాలని కోరారు. బాధితుల విషయాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించండి



## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

## ఐటిడిఎ,అటవీ శాఖ అధికారులకు వినతి

**లక్ష్మీదేవిపల్లి జనవరి 27 ప్రజాజ్యోతి:** లక్ష్మీదేవిపల్లి మారుమూల ఏజెన్సీ గ్రామాల పోదు రైతులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు కోసం విద్యుత్, మోటార్లు ఏర్పాటు చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండలంలోని లక్ష్మిపురం, బొజ్జలగూడెం, చింతకుంట గ్రామపంచాయతీల్లో పర్యటించి అక్కడి పోడు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు వినతిపత్రం అందించి ఐటిడిఎ అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ మూడు గ్రామపంచాయతీల్లోని గిరిజన రైతులు అనాదిగా పోడు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరి భూములకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు 120 మంది గిరిజన రైతులు తమ భూములకు విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయాలనీ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అధికారులు స్పందించి త్రి పేస్ విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయడంద్వారా గిరిజనులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు. సాబీర్ పాషా వెంట మండల నాయకులు దార శ్రీనివాస్, వర్స రామస్వామి, జోగా రామయ్య, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్ తదితరులు వున్నారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్



-మొదటిపేజీ తరువాయి

విలీనం, 2 పీఆర్‌సీలు అమలు చేయాలనే అంశం వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. అలాగే సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు వెంటనే చెల్లించాలని కూడా కోరుతున్నారు. వీటిని నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాలు నోటీసుల్లో పేర్కొన్నాయి. ఆర్టీసీ జేఏసీ, కార్మిక సంఘాలు మాత్రం సమ్మె తేదిని ఇంకా ప్రకటించలేదు.

పనిగంటలు పెంచారు : ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు భారీ ఎత్తున బస్ భవన్ వద్దకు రావడంతో పోలీసులను భారీ సంఖ్యలో మోహరించారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆర్టీసీ జాయింట్ యాక్షన్? కమిటీ (జేఏసీ) ఆరోపణలు చేసింది. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయని జేఏసీ అసహనం వ్యక్తం చేసింది. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్? చేసింది. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించకుండా, యూనియన్లను రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల డిమాండ్ చేశాయి.

"ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అవుతుంది. ఆర్టీసీ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నుండి మంత్రుల వరకు అందరిని కలిశాం. అయినా మా సమస్యలను పరిష్కరించలేదు. గత ప్రభుత్వం విలీన ప్రక్రియను 90 శాతం పూర్తి చేసింది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఎందుకు అమలు చేయడం లేదు? 2021 పీఆర్సీ ఇవ్వడంలేదు. 14 నెలలు సమయం ఇచ్చాం. ఇక మాకు ఓపిక లేదు. ఆర్టీసీని అభివృద్ధి చేస్తామని చెప్పి ప్రైవేటు బస్సులు ఆర్టీసీలో ప్రవేశపెట్టి సంస్థ మనుగడకే ప్రమాదం కలిగేలా చేస్తున్నారు" -ఈదురు వెంకన్న, ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్

**బస్‌భవన్‌లో ఆర్టీసీ అధికారులకు సమ్మె నోటీసులు అందిస్తున్న జేఏసీ నాయకులు గతంలోనే ప్రకటించిన జేఏసీ**

ఆర్టీసీ పరిరక్షణకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలంటూ ఇవాళ సమ్మె నోటీస్ ఇవ్వాలని టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ గతంలోనే నిర్ణయించింది. ఈనెల 22న బుధవారం ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్‌ఛైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా, తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలుచేయలేదని వారు విమర్శించారు. ప్రైవేట్ సంస్థల ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలకు ఆర్టీసీని కట్టబెడుతున్నారని ప్రధానంగా ఆరోపించారు.

"కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పినట్టు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. కార్మికుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి. 2021 పీఆర్సీని ప్రకటించి, 2017 బకాయిలు చెల్లించాలి. 15 రోజుల్లో యాజమాన్యం స్పందించి మా డిమాండ్స్ నెరవేర్చాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుస్తాం సమ్మెకు మద్దతు కూడగడుతాం. ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలి" -థామస్ రెడ్డి, ఆర్టీసీ జేఏసీ వైస్ ఛైర్మన్

కార్పొరేట్ సంస్థల ఎంట్రీ వల్లే

ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణను కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడం, ఎలక్ట్రిక్ బస్సుల డిస్కౌంట్ పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేటు పెట్టుబడిదారులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పలు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎస్‌డబ్ల్యూసీ ఐఎన్‌టీయూసీ, ఎస్‌డబ్ల్యూసీ సీఐటీయూ ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, వీఎస్‌రావు గతంలోనే ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రిక్? బస్సుల కొనుగోలుకు ప్రభుత్వాలు ఆర్థిక చేయూతను అందించాలని, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న రాయితీ, ప్రోత్సాహకాలను నేరుగా ఆర్టీసీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బిల్డప్ ఇచ్చుడు కాదు..
## పథకాలు అమలు చేయాలి

-మొదటిపేజీ తరువాయి



ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్ రెడ్డి నువ్వు తెలంగాణ ఉద్యమంలో ఉల్టా ఉన్నావు.. తుపాకీ పట్టుకుని విద్యార్థుల మీదకు గురిపెట్టావు. ఉద్యమంలో కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు తేడా ఏందంటే.. 9 నెలల పాటు ఒక తల్లి బిడ్డను ఎలా మోస్తదో.. పురిటినొప్పులు పడుతూ ఒక బిడ్డకు ఎలా జన్మనిస్తదో.. అలానే టీఆర్ఎస్ కూడా కేసులు ఎదుర్కొని, దెబ్బలు తిని, ఎదురుదెబ్బలు తిని, అవమానాలకు గురై 14 ఏండ్లు పాటు తెలంగాణ ప్రజలను ఐక్యం చేసి.. చావు నోట్లో తలపెట్టి.. తల్లి పాత్ర పోషించి, పురిటినొప్పులు పడి తెలంగాణ అనే బిడ్డకు జన్మనిచ్చిన పాత్ర టీఆర్ఎస్‌ది. తెలంగాణ ఉద్యమంలో నీ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏంది.. ఉంటే గింటే ఆ మంత్రసాని పాత్ర పోషించింది అని కేటీఆర్ తెలిపారు. నీవు పెట్టబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషపడుతాం. రూ. లక్షా 78 వేల కోట్లు అని బిల్డప్ ఇచ్చుడు కాదు.. 2024లో ఇట్లనే చెప్పారు.. రూ. 42 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కానీ ఇవాళ ప్రజలు మీ మీద అనుమాన పడుతున్నారు. నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉంటదో.. కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో కూడా వాస్తవం అంతే ఉంటది అని. 42 వేల కోట్ల పెట్టబడులు అని చెప్పినా.. ఇప్పటికీ ఒక్కటి కూడా రాలేదు.. కాబట్టి నిన్ను ఎవరు నమ్ముతలేరు. ప్రభుత్వ, ప్రజల పైసలతో హోర్డింగ్స్ పెడుతున్నవ్.. మా బొమ్మలు ఎందుకు.. చేతనైతే నీ బొమ్మ పెట్టుకో. రేవంత్ రెడ్డి చేతనైతే ఎప్పుడు పెట్టుబడులు వస్తాయో చెప్పు.. మా పిల్లలకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయో చెప్పు. మా కంటే ఎక్కువ చేసి చూపెడితే మీకు సన్మానం కూడా చేస్తాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

నిన్న కొడంగల్‌లో ఒకటే స్పీచ్‌లో రెండు మాటలు మాట్లాడిండు.. తెల్లారే వరకు అందరికి రైతు భరోసా పైసలు పడుతవి అని చెప్పిండు.. 15 నిమిషాల్లో మాట మార్చిండు.. రేవంత్ రెడ్డిని చూస్తే డౌటస్తుంది.. అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా ఉన్నాడు. అందరికీ తెల్లారే వరకు డబ్బులు పడుతవి అని అన్నాడు.. పది నిమిషాల్లోనే మాట మార్చి 31 వరకు అన్నాడు. ఏడాది మళ్లీ చెప్పలేదు. కాబట్టి వీరి మాటలకు గ్యారెంటీ లేదు. మార్చి 31 డెడ్‌లైన్ ఎందుకు పెట్టిండో తెలుసా.. ఓట్ల కోసం. 12786 గ్రామపంచాయతీలు ఉంటే 612 గ్రామాల్లోనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తడంట అని కేటీఆర్ పేర్కొన్నారు.

**రేవంత్ ఏడాది పాలనలో 12 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు : కేటీఆర్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న రేవంత్ రెడ్డి హామీ నీటి మీద రాతలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన తర్వాత కూడా 12 వేల ఉద్యోగాలు దాటలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రాహుల్ గాంధీ అశోక్‌నగర్ వెళ్లి.. గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న అభ్యర్థులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వలేదని దుష్ప్రచారం చేసి.. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వాగ్దానం చేశారు. కానీ ఇవాళ్టికి ఒక కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇక కేసీఆర్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదని అంటున్నారు. 2 లక్షల 32 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 1,60,283 ఉద్యోగాలను భర్తీ చేశాం. కానీ ఇవ్వనేలేదు అని కాంగ్రెసోళ్లు ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఏడాదికి 16 వేల ఉద్యోగాల చొప్పున భర్తీ చేశాం. కానీ ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యాం. పేపర్లు లీక్ అయ్యాయని అభ్యర్థులను రెచ్చగొట్టి మనకు దూరం చేశారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ చెప్పారు. ఏడాది పూర్తయినా తర్వాత కూడా 12 వేల ఉద్యోగాలు దాటలేదు. మనం వేసిన నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇచ్చి తామే ఇచ్చినట్టు ఫోజులు కొట్టుకుంటున్నారు. అందుకే ఈ విషయాలను సోషల్ మీడియా, కాలేజీ, స్కూల్ సభల్లో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. మెడికల్, రెసిడెన్షియల్, నర్సింగ్ కాలేజీల గురించి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఉన్న అవకాశం కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. ఇతర రాష్ట్రాలకు ఈ వెసులుబాటు లేదు. ఓపెన్ కేటగిరలో కూడా మనం కొట్లాడొచ్చు. రాష్ట్రపతిని ఒప్పించి, మెప్పించి కేసీఆర్ రిజర్వేషన్లు తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు.

**రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని.. గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దాం : కేటీఆర్**

కాంగ్రెస్ పార్టీ అనేక అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అబద్దాలతో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దామని బీఆర్ఎస్వీ నేతలకు, విద్యార్థులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ మాట్లాడారు. జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ వర్ధంతి.. బాపును తలచుకుంటూ.. కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతూ ఒరిజినల్ గాంధీ.. ఈ డూప్లికేట్ గాంధీలకు బుద్ధి తెచ్చేలా ఒక ప్రోగ్రామ్ తీసుకుందాం. జనవరి 30 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతుంది కాబట్టి.. 420 హామీలపై ప్రశ్నిద్దాం. గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి వినతపత్రం ఇస్తూ.. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ కలలోకి వచ్చి.. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేట్టు ఆదేశాలు ఇవ్వండంటూ వినతిపత్రం ఇద్దాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో రైతుల ఆత్మహత్యలపై ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పర్యటించి.. ఆ రైతుల కుటుంబాల్లో భరోసా నింపింది. ఆదిలాబాద్‌లో బ్యాంకులోనే రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ 420 రోజుల్లో 410 మంది రైతులు చనిపోయారు. గురుకులాల్లో పెద్ద ఎత్తున పిల్లలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. హయత్‌నగర్‌లో మైనార్టీ గురుకులంలో ఇవాళ ఓ విద్యార్థిని చనిపోయింది. మెట్‌పల్లిలో ఆరుగురు విద్యార్థులకు పాము కరిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. గురుకుల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పి.. బీఆర్ఎస్వీ నేతృత్వంలో గురుకులాల బాట కార్యక్రమం చేపడితే.. ప్రభుత్వం కళ్లు తెరిచింది. మంత్రులు, కలెక్టర్లు గురుకులాల్లో పర్యటించారు. రెండు రోజులు మంత్రులు డ్రామాలు ఆడి.. మళ్లీ గురుకులా వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 మంది పైచిలుకు నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరని ఆదుకోండి.. ఇకనైనా మొద్దునిద్ర వీడండి అని ప్రభుత్వానికి సూచించాం. 420 హామీల మోసాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

## '15 గ్యారంటీ'లతో ఆప్ మేనిఫెస్టో



ఢిల్లీ ప్రజలపై ఆమ్ అద్మీ పార్టీ ఉచితాల వర్షం కురిపించింది. ఈ మేరకు సోమవారం 'కేజ్రీవాల్ కి గ్యారంటీ' పేరుతో 15 హామీలతో ఎన్నికల మేనిఫెస్టోను ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విడుదల చేశారు. ఉద్యోగాల కల్పన, మహిళా సమ్మాన్ యోజన, సంజీవని పథకం తదితర హామీలు ఇందులో ఉన్నాయి. వృద్ధులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పతుల్లో ఉచిత వైద్యం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. వీటితో పాటు పలు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. మెట్రో ఛార్జీల్లో 50శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో వీటన్నింటిని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తమ పథకాలను బీజేపీ కాపీ కొడుతోందని ఈ సందర్భంగా కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేజ్రీవాల్ గ్యారెంటీలు ఇవే!**

అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగాల కల్పన

మహిళా సమ్మాన్ యోజన పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.2,100 ఆర్థిక సాయం

సంజీవని పథకం కింద 60 ఏళ్లు నిండిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులో ఉచిత వైద్యం

నీటి సరఫరా బిల్లులు మాఫీ

24 గంటల నీటి సరఫరా

యూరప్‌లో మాదిరిగా రోడ్ల నిర్మాణం

యమునా నది శుభ్రం చేయడం

డా.అంబేడ్కర్ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఢిల్లీ మెట్రో ప్రయాణంలో 50 శాతం రాయితీ

పూజారులు, గ్రంథీలు ఒక్కొక్కరికి రూ.18 వేలు

అద్దెదారులకు ఉచిత కరెంటుతో పాటు ఉచిత నీటి సౌకర్యం, మురుగు నీటి వ్యవస్థను పరిష్కరించడం, రేషన్ కార్డులు మంజూరుచేయడం

ఆటో, టాక్సీ, ఈ-రిక్షా డ్రైవర్ల కుమార్తెల వివాహాలకు రూ.1లక్ష అందజేత, వారి పిల్లలకు ఉచిత కోచింగ్, జీవిత బీమా

రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ)లకు ప్రైవేటు గార్డులను ఆప్ అందించనుంది.

ఆప్? 'మిడిల్? క్లాస్ మేనిఫెస్టో'

ఇటీవల ఢిల్లీలోని మధ్యతరగతి ప్రజల కోసం ఆప్ 7 పాయింట్ల మేనిఫెస్టో విడుదల చేసింది. భారత ఆర్థిక వ్యవస్థకు సిసలైన సూపర్ పవర్ లాంటి మధ్యతరగతి ప్రజానీకాన్ని కేంద్రంలోని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయంటూ కేజ్రీవాల్ ఆరోపించారు

మాతృ యజ్ఞము (పెద్దకర్మ)

శ్లో॥ మాత పితృ సమందైవమ్ | నదైవం పితృ అర్చయేత్
సర్వతీర్థ ఫలం ధ్యేయం | మాతావందనతాం సదా ||



స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం, పుష్యమాసం, బ॥ చవితి, శుక్రవారం తేది: 17-01-2025 రోజున మా తల్లి గారైన **శ్రీమతి దేవిశెట్టి రాజమణి** గారు పరమపదించినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

తేది: **28-01-2025** పుష్యమాసం, బ॥ చతుర్దశి, మంగళవారం రోజున పెద్దకర్మ జరుపబడును. కావున తామెల్లరు విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరు.

గమనిక: **సహపంక్తి భోజనాలు మధ్యాహ్నం 1:00 గం.ల నుండి**

**కార్యస్థలం:**

మాస్వగృహం: ఇ.నెం. 8-4-401, CPI ఆఫీస్ వెనుక, గణేశ్ నగర్, కరీంనగర్.

**ఇట్లు**

**భర్త:** దేవిశెట్టి రాజమౌళి

**కుమారులు:** దేవిశెట్టి శ్రీనివాస్, దేవిశెట్టి ఆంజనేయులు, దేవిశెట్టి నవీన్ కుమార్

**కోడళ్ళు:** రమ్యశ్రీ, అపర్ణ, మంజుల

**కూతురు, అల్లుడు:** తోట అనిత, తోట మహేష్

మనుమలు, మనుమరాండ్లు మరియు బంధు, మిత్రులు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967